RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 128 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం - 28 - జూన్ - 2026 | వెల రూ. 5 /-

'సర్'ను సీరియస్ గా తీసుకోండి : కేటీఆర్

- మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- కార్యకర్తలు కదం తొక్కితే బీఆర్ఎస్‌కే మెజార్టీ వస్తుందని వెల్లడి
- రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా

నేటి శుభోదయ, హైదరాబాద్ : మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వికాసం పోయి విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలాయని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ కిట్ పోయి కరెంటు కోతలు వచ్చాయని.. రైతుబంధు పోయి 'రాహుల్ బంధు' వచ్చిందని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలకు పాతర వేసి, కుంభకోణాల జాతర నడిపిస్తున్నారని ఆరోపించారు. మహేశ్వరంలో కార్యకర్తల జోష్ చూస్తుంటే సబితా ఇంద్రారెడ్డి గెలుపు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం తథ్యమనిపించిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నా.. జనం మాత్రం 50 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్‌నే తలుచుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ....

▸▸ 2



జూలై 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..

- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన, నగదు రహిత వైద్యమే లక్ష్యం
- ఉద్యోగ దంపతుల్లో ఒకరి జీతం నుంచే కంట్రిబ్యూషన్ వసూలుకు నిర్ణయం
- త్వరలోనే ఆసుపత్రుల జాబితా, ప్యాకేజీ రేట్లను ప్రకటించనున్న ప్రభుత్వం

నేటి శుభోదయ, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన, క్రమబద్ధమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూపొందించిన నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)ను జూలై 15న ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య సదుపాయం కల్పించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఇటీవల జరిగిన ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో పథకం ప్రారంభ తేదీని ఖరారు చేశారు. వారం రోజుల్లోగా వివిధ ఆసుపత్రుల యాజమాన్యాలతో ట్రస్ట్ సభ్యులు కీలక భేటీ నిర్వహించనున్నారు. ఆ తర్వాత నూతన ఈహెచ్ఎస్ మార్గదర్శకాలు, చికిత్సల ప్యాకేజీ ధరలు, ఎంప్యానెల్...

▸▸ 2

ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై కీలక ఆదేశాలు

- నిర్మాణ వ్యయం పెరగకుండా అదుపు చేసేందుకే ఈ నిర్ణయం
- 500 నుంచి 750 చదరపు అడుగుల మధ్యే స్లాబ్ ఉండాలని ఆదేశం
- ముందువైపు మూడు అడుగులు, మిగతా వైపులా ఒక అడుగు మించరాదని స్పష్టీకరణ
- లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారని గుర్తించిన గృహ నిర్మాణ సంస్థ

నేటి శుభోదయ, హైదరాబాద్ : తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వ్యయం లబ్ధిదారులకు భారంగా మారకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల స్లాబ్ పరిమాణంపై పరిమితులు విధిస్తూ శనివారం నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. పేద లబ్ధిదారులు అనవసరపు ఖర్చులతో అప్పుల పాలు కాకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ...

▸▸ 2

రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు : అమిత్ షా

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి
- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా
- 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య

▸▸ 2

ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి? - హరీశ్ రావు

- చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్ భేటీపై హరీష్ స్పందన
- తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ
- శిష్యుడు సీఎం అయ్యాడని చంద్రబాబు గుండ్రేవులను తీసుకొస్తున్నారని ఆరోపణ

వివరాలు 2 లో

'నాకు ఏం జరిగినా రేవంత్ రెడ్డిదే బాధ్యత'

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

నేటి శుభోదయ, హైదరాబాద్ : ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తన సెక్యూరిటీని తొలగించిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భవిష్యత్తులో తనకు ఏదైనా హాని జరిగితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ప్రవీణ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే అధికార పార్టీ తనను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. విపక్ష నేతగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఒక మాజీ ఉన్నతాధికారిగా, ప్రజానేతగా ఉన్న తనకు రక్షణ లేకుండా చేయడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. తాను చేసే ప్రతి పోరాటం ప్రజల కోసమేనని, అందులో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని ప్రవీణ్ కుమార్ చెప్పారు. భద్రత తొలగించినంత మాత్రాన తాను భయపడబోనని తెలిపారు.



ఢిల్లీలో తీవ్ర భూప్రకంపనలు..

ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

- ఢిల్లీ, ఉత్తర భారతదేశంలో శనివారం సాయంత్రం భూప్రకంపనలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు వెల్లడి
- భయంతో ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

▸▸ 2

తెలంగాణకు చల్లని కబురు..

వారం రోజుల పాటు విస్తారంగా వర్షాలు!

- రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు
- రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- ఉత్తర, తూర్పు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు నేడు ఎల్లో అలర్ట్
- హైదరాబాద్‌లో రాత్రికి భారీ వర్షం పడే సూచనలు

▸▸ 2

హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా అజిత్ రెడ్డి

ప్రస్తుతం ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొనసాగుతున్న అజిత్ రెడ్డికి అదనపు బాధ్యతలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ

మెట్రో ఫేజ్-2 విస్తరణ ప్రయత్నాల మధ్య ఈ నియామకం ప్రాధాన్యం

వివరాలు 2 లో

తెలంగాణలో తొలిసారిగా.. అరుదైన అతిపెద్ద సీతాకోకచిలుక

▸▸ 2

జూలై 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

మొదటిపేజీ తరువాయి..

చేసిన ఆసుపత్రుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైన పక్షంలో, వారిలో ఒకరి వేతనం నుంచి మాత్రమే హెల్త్ కంట్రిబ్యూషన్‌ను మినహాయించనున్నారు. ఈ నిర్ణయం వల్ల అటువంటి ఉద్యోగ కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గనుంది. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో పూర్తి పారదర్శకతను నిర్ధారిస్తూ, ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్'ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ట్రస్ట్ పర్యవేక్షణలోనే నూతన ఆరోగ్య పథకం అమలు కానుంది.

'సర్'ను సీరియస్ గా తీసుకోండి - కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

బంగాళాఖాతంలో కలవడం పక్కా అని జోస్యం చెప్పారు. కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్‌కే మెజారిటీ వస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే కేడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను సీరియస్ గా తీసుకోవాలని... అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి.. ఉన్న ప్రధాన ఉద్దేశం. గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఇకపై ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్‌ను 500 నుంచి 750 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించుకోవాలి. స్లాబ్ ప్రొజెక్షన్ (ఓవర్‌హ్యాంగ్) ముందువైపు మూడు అడుగులు, మిగతా మూడు వైపులా ఒక్క అడుగుకు మించరాదని స్పష్టం చేశారు. కొత్తగా చేపట్టే నిర్మాణాలతో పాటు, ప్రస్తుతం బేస్‌మెంట్ లేదా రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులు అవసరానికి మించి పెద్ద సైజులో స్లాబులు వేస్తుండటంతో నిర్మాణ వ్యయం అమాంతం పెరుగుతోందని గృహ నిర్మాణ సంస్థ గుర్తించింది. గోడల నుంచి ఎనిమిది అడుగుల వరకు కూడా స్లాబులను పొడిగిస్తున్న సందర్భాలు ఉన్నాయని, దీనివల్ల పేద లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోతోందని అధికారులు తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ పరిమితులు విధించింది. ఎండ, వానల నుంచి రక్షణ కోసం భారీ ఆర్‌సీసీ స్లాబులకు బదులుగా కిటికీలు, తలుపులపై సన్‌షేడ్లు, టైల్డ్ రూఫ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన పేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సాయం దుర్వినియోగం కాకుండా, లబ్ధిదారులకు భారం కలగకుండా గృహ నిర్మాణం పూర్తి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కొత్త నిబంధనలపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రభుత్వం ఆదేశించింది.

తెలంగాణలో తొలిసారిగా.. అరుదైన అతిపెద్ద సీతాకోకచిలుక

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ జీవవైవిధ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం నమోదైంది. భారతదేశంలోనే అతిపెద్ద సీతాకోకచిలుక జాతులలో ఒకటైన 'సదరన్ బర్డ్‌వింగ్' రాష్ట్రంలో తొలిసారిగా వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ఈ అరుదైన సీతాకోకచిలుకను అధికారులు గుర్తించారు. ఈ ఆవిష్కరణతో రాష్ట్ర జీవవైవిధ్య రికార్డులలో ఒక కొత్త అధ్యాయం చేరింది. రిజర్వ్‌లోని కొల్లాపూర్ రేంజ్‌లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నీలేష్, వన్యప్రాణి జీవశాస్త్రవేత్త డాక్టర్ రవికాంత్ ఈ సీతాకోకచిలుకను గుర్తించి, డాక్యుమెంట్ చేశారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమఠ్ సహా ఇతర సీనియర్ అధికారులు వారిని అభినందించారు. సాధారణంగా పశ్చిమ కనుమలకే పరిమితమైన ఈ సీతాకోకచిలుకను 'సహ్యాద్రి బర్డ్‌వింగ్' అని కూడా పిలుస్తారు. ఇది కర్ణాటక రాష్ట్ర అధికారిక సీతాకోకచిలుక. దీని రెక్కల విస్తీర్ణం 140 నుంచి 190 మి.మీ. వరకు ఉంటుంది. తూర్పు కనుమలలోని అమ్రాబాద్ ప్రాంతంలో దీని ఉనికిని గుర్తించడం ఆవాసాల అనుసంధానంపై అధ్యయనానికి కీలకంగా మారింది. ఇప్పటికే 100కు పైగా సీతాకోకచిలుక జాతులకు నిలయమైన అమ్రాబాద్‌లో ఈ కొత్త ఆవిష్కరణ జీవవైవిధ్య ప్రాముఖ్యతను మరింత పెంచింది.

రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు : అమిత్ షా

మొదటిపేజీ తరువాయి..

రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు.

విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తెలంగాణకు చల్లని కబురు.. వారం రోజుల పాటు విస్తారంగా వర్షాలు!

మొదటిపేజీ తరువాయి.. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి చాలా రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే, తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రానున్న ఏడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం.. నేడు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీ చేశారు. వీటితో పాటు హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా అజిత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ అధికారి బి. అజిత్ రెడ్డి నియమితులయ్యారు. ఆయనకు ఈ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అజిత్ రెడ్డి పరిశ్రమలు, వాణిజ్య శాఖ పరిధిలోని 'ఇన్వెస్ట్ తెలంగాణ' చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (ఐడీఈఎస్) అధికారి అయిన అజిత్ రెడ్డికి, రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఈ కొత్త బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నగరంలో పట్టణ రవాణా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే క్రమంలో ఈ నియామకం అత్యంత కీలకమైనదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం సర్ఫరాజ్ అహ్మద్ హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమై మెట్రో రైలు విస్తరణపై చర్చించారు. మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ ప్రణాళికల కోసం ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ (ఎసబ:ీక్యాప్స్)ను కన్సల్టెంట్‌గా నియమించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

ఢిల్లీలో తీవ్ర భూప్రకంపనలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

మొదటిపేజీ తరువాయి.. దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం బలమైన భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాల నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక జనం ఆందోళన చెందారు. ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన 6.2 తీవ్రత కలిగిన భారీ భూకంపం కారణంగానే ఈ ప్రకంపనల వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 7:04 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో, భూమికి 215 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంప ప్రభావంతో జమ్ము కశ్మీర్, ఢిల్లీ మరియు పరిసర ప్రాంతాల్లో భూమి స్పష్టంగా కంపించింది. బహుళ అంతస్తుల భవనాలు ఊగిపోవడంతో నివాసితులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. పలుచోట్ల ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో గుమిగూడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వెలుగుచూశాయి. అయితే, ఈ భూప్రకంపనల వల్ల భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు స్పష్టం చేశారు.

ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి? - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి.. కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

సర్ "ప్రక్రియ ప్రోగ్రామ్ ను పర్యవేక్షించిన : ఏంఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ :
తెలంగాణలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులను కాంగ్రెస్ అప్రమత్తం చేసింది.ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా పురపాలక మున్సిపల్ సంస్థ పరకాల పట్టణంలోని 26 బూతులలో సర్ ప్రక్రియను, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఎంసి పరకాల చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఈ సర్ ప్రక్రియకు సంబంధించిన కీలక పరిణామాలను ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్,వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,4వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, 51వ బూత్ బి ఎల్ ఏ, బొచ్చు కుమార్ ఆధ్వర్యంలో శనివారం చందుపట్ల రాజిరెడ్డి సర్ ప్రక్రియ పర్యవేక్షణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ..సర్ ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తూ. క్షేత్రస్థాయిలో పర్యటించి, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగిపోకుండా చూడాలని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు (బిఎల్ఏ) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు.. బూత్ ఏజెంట్లు ప్రతి బూతు పరిధిలో బిఎల్ఓ తో తిరుగుతూ ప్రతి ఓటర్ ను వెరిఫికేషన్ చేయాలి.అధేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని,అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా తొలిగిపోకుండా చూడాలి బి ఎల్ ఏ లకు సూచించారు. ఇట్టి సర్ ప్రక్రియలో నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు, పొరండ్ల వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్. గడ్డం శివకుమార్,బిఎల్ఓ కే.సునీత,హరి తదితరులు పాల్గొన్నారు.

పరిషత్ ఎన్నికలకు కసరత్తు

- **ఇప్పటికే 4 విడతలుగా స్తంభించిన కేంద్ర ఆర్థిక సంఘం నిధులు**
- **ప్రతి త్రైమాసికంలో రూ.300 కోట్ల చెప్పున నష్టం**
- **క్షేత్రస్థాయి రాజకీయ స్థితిగతుల అంచనా, ఎన్నికలకు సమాయత్తం**

హైదరాబాద్, నేటి శుభోదయ :
తెలంగాణలో జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీ), మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కేంద్రం నుంచి నిధులు రావడం స్తంభించిపోవడంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత కసరత్తు మొదలు పెట్టింది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను మరోసారి పరిశీలించి సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితులు అనుకూలిస్తే ఆగస్టు నెలలోనే ఈ ఎన్నికలు జరిగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో మరోమారు రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగనుందన్న ప్రచారం జోరందుకుంది. ఈ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా, నామినేషన్లు కూడా మొదలయ్యాయి. అయితే, బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ విచారణ కారణంగా రాష్ట్ర హైకోర్టు అక్టోబరు 9న ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత హైకోర్టు అనుమతితో గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. రిజర్వేషన్ల విధానం ప్రకటించిన అనంతరం, హైకోర్టు అనుమతితో మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, అది సాధ్యం కాలేదు. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఎట్టిపరిస్థితుల్లోనూ పరిషత్ ఎన్నికల ప్రక్రియను సాధ్యమైనంత త్వరలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసిపోగా పరిషత్ ఎన్నికలు ఏప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్నికల కమిషన్ ఆకస్మాత్తుగా ఓటర్ జాబితాలపై దృష్టి సారించడంతో అన్ని జిల్లాల్లో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై ఆశావహులకు ఆశలు మొదలయ్యాయి. ప ల్లెల్లో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలకు సన్నాహాలు మొదలైనట్లు ప్రజలు భావిస్తున్నారు. వచ్చే నెలాఖరులో షెడ్యూల్ తో పాటు వెంటనే నోటిఫికేషన్ కూడా వెలువరించి ఆగస్టు మొదటి వారంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసే దిశగా కసరత్తు జరుగుతోంది.ఎన్నికల నిర్వహణ దిశగానే ఎన్నికల కమిషన్ ఓటర్ జాబితాల పునఃపరిశీలన, సరిచేయడం, మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. 2024 జులై 3న మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీ), జులై 4న జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల (జడ్పీటీసీ) పదవీకాలం ముగిసింది. దాదాపు రెండేళ్లు దగ్గర పడుతున్న క్రమంలో పంచాయతీ ఎన్నికలతో పాటే పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని భావించారు. పంచాయతీ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడంతో గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ పడడానికి సిద్ధమైన ఆశావహులకు నిరాశ ఎదురైంది. ఈ పరిస్థితుల్లో తాజాగా ఓటర్ జాబితా లపై ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టడంతో పల్లెల్లో మళ్లీ ఆశావహుల సందడి మొదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందిన అదనపు ఓటర్ల జాబితాను మండలాల వారీగా విభజించి, గ్రామపం చాయతీ వార్డులకు మ్యాపింగ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఓటర్లు గ్రామంలోని వార్డు పరిధిలోని పోలింగ్ స్టేషన్కు అనుసంధానం చేయాలని పేర్కొంది. ఇందుకోసం టెల్ – పోల్ సాఫ్ట్ వేర్ ద్వారా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది మ్యాపింగ్ చేసిన తర్వాత జిల్లా స్థాయి అధికారులు ధ్రువీకరించి పోలీస్ స్టేషన్లకు లింక్ చేయాలని ఆదేశాల ఇచ్చింది. ఓటర్ జాబితా సరిచేయడం, పోలీస్ స్టేషన్, వార్డుల మ్యాపింగ్ ప్రక్రియను ఏప్రిల్ 23వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో త్వరలోనే పరిషత్ ఎన్నికలు జరుగుతాయనే చర్చ మొదలైంది.రాష్ట్రంలో పరిషత్ ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఎంపీటీ సీ, జెడ్పీటీసీ స్థానాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహిం చకపోవడంతో వందల కోట్ల గ్రాంట్లు ఆగిపోయాయి. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తేనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తామని కేంద్రం తేల్చిచెప్పింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంతో విడతలవారీగా నిధులు విడుదల చేసింది. అయితే, కేంద్రం ఆర్థిక సంఘం నిధుల్లో 80 శాతం పంచాయతీలకు 15 శాతం పరిషత్లకు కేటాయించడం చట్టబద్ధమైన అనవాయితీగా వస్తోంది. జిల్లా, మండల పరిషత్లకు ప్రజాప్రతినిధులు లేనిదే నిధులు విడుదల చేసే ప్రసక్తే లేదని కేంద్రం తాజాగా మరోసారి స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇప్పటికే 15వ ఆర్థికసంఘంగడువు ముగిసి 16వ ఆర్థిక సంఘం పీరియడ్ ప్రారంభమైంది. ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకపోవడంతో నిధుల రాకపై నీలినీడలు కమ్ముకున్నాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం.. స్థానిక సంస్థల్లో ఎన్నికైన పాలకవర్గాలు ఉన్నప్పుడే నిధులను విడుదల చేస్తారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది కాలం పూర్తవుతోంది. అప్పటినుంచి ఈ స్థానాలు ఖాళీగానే ఉన్నాయి.ఈ కారణంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా 15వ ఆర్థికసంఘం కోటా కింద ప్రతి త్రైమాసికంలో రూ.300 కోట్ల చొప్పున రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ.800పైగా కోట్లకు పైబడిన నిధులు పెండింగ్ లోనే ఉన్నాయి. గత మార్చితోనే 15వ ఆర్థిక సంఘం గడువు ముగియగా ఏప్రిల్ నుంచి 16వ ఆర్థిక సంఘం అమల్లోకి వచ్చింది. అయితే, పాత బకాయిలు రావాలన్నా, కొత్త నిధులు కేటాయించాలన్నా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇటీవల కేంద్రం విడుదల చేసిన 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాల్లో నిబంధనలు కఠినంగా ఉన్నాయి. స్థానిక సంస్థలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం నేరుగా నిధులను బదిలీ చేస్తున్నది. ఎన్నికలు జరపని పక్షంలో ఆయా రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్లలో కోత విధించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా స్పందించి ఎన్నికలు నిర్వహించకపోతే వచ్చే ఐదేండ్లపాటు రావాల్సిన నిధులను రాష్ట్రం నష్టపోయే ప్రమాదం ఉంది. ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన (10.07.2025 నుండి 05.02.2026 వరకు) జాబితా లోని అదనపు ఓటర్లను గుర్తించారు. మండలాల వారీగా వారిని సంబంధిత పంచాయతీ, పోలింగ్ కేంద్రాల జాబితాల్లో జత చేశారు. ఈ సమాచారం ఆధారంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొం దించారు. జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీకరించాక సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ యూజర్ మాన్యువల్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు ఈ జాబితాలను అనుసంధానించాలని ఎస్ఈసీ పేర్కొంది. అయితే డేటాలో ఏవైనా వ్యత్యాసాలుంటే ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని అధికారులు సూచించారు.--- క్షేత్రస్థాయిలో ఆశావహుల సందడిఅధికార కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు అధిక స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆశావహులు ప్రజలతో మమేకం కావడానికి పల్లెల్లో పలకరింపులు మొదలు పెట్టారు. పెద్దల వద్దకు వెళ్లి మద్దతు కూడగట్టుకుంటున్నారు. కుల సంఘాలు, యువజన సంఘాలు,మహిళా సంఘాలతో సమాలోచనలు చేస్తున్నారు.

పచ్చదనం పరిమళించే దిశగా "హరితో దయ" కార్యక్రమం

పిల్లల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపే లక్ష్యం - జీడిమెట్ల సీఐ రామచంద్రారెడ్డి

హైదరాబాద్, నేటి శుభోదయ :
చింతల్లోని శ్రీ చైతన్య పాఠశాలలో "స్మార్ట్ లివింగ్ – హరితో దయ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడిమెట్ల సీఐ రామచంద్రారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలు ప్రతి నెలా "స్మార్ట్ లివింగ్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, డీన్ సైదులు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్లు మురళీకృష్ణ, వెంకట శివ, డీన్ సైదులు, ఏవో సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథనిలో గౌడ్స్ కమ్యూనిటీ హాల్ రేనోవేషన్ పనులకు శ్రీకారం

- మున్సిపల్ చైర్మెన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని, నేటి శుభోదయ : మంథని మున్సిపాలిటీ పరిధిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో నగరాభివృద్ధి నిధులు రూ. 20 లక్షలతో గౌడ్స్ కమ్యూనిటీ హాల్ రేనోవేషన్ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని సర్వాంగసుందరంగా అభివృద్ధి చేసి, ఆదర్శ (మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి మరియు పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘ నాయకులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడికి చెక్.. గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపులకు బోర్లు

బోనకల్, నేటి శుభోదయ : బోనకల్, గ్రామంలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ, గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపుల ఏర్పాటుకు బోర్లు తవ్వించారు. ఎరుకల కాలనీ, లంబాడీ కాలనీల్లో చేతిపంపుల ఏర్పాటుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీకి అవసరమైన తాగునీటి వసతులు కల్పించేందుకు నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సేవా సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.గ్రేస్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్నెస్ట్ పాల్ మాట్లాడుతూ, గ్రామాల్లో మంచినీటి సమస్యను తగ్గించేందుకు సంస్థ తరపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పాటును కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాము, నరేష్, పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ రాజు నాయక్ , వార్డు సభ్యులు జరుపుల లావణ్య, తాళ్లూరి జ్యోతి, జరుపుల శివకృష్ణ, భూక్య శ్రీను, గుగులోతు స్వామి, బాదావత్తు గంగు, బోడ యోగి శ్రీనివాస్, భూక్య బాలు మరియు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

త్యాగనిరతికి, స్నేహభావానికి ప్రతీక మొహర్రం

పాల్వంచ, నేటి శుభోదయ : త్యాగనిరతికి, స్నేహభావానికి, ప్రతీక ముస్లింల పర్వదినం మొహర్రం అని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మొహర్రం సందర్భంగా శుక్రవారం రాత్రి పాత పాల్వంచలోని పీరీల చావిడి వద్ద ఏర్పాటైన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులమతాలకతీతంగా, అన్ని వర్గాల ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ ఇమామ్, షైక్ ఖాజామియా, షైక్ నిజముద్దీన్ ఎండీ ఇర్షాద్, ఎస్ డి కరీం, షైక్ యాకుబ్, షైక్ అజమాత్అలీ, షైక్ నజీర్, షైక్ గుమ్మాశావాలి, షైక్ యాకుబ్ అలీ, షైక్ షాకీర్, షైక్ జాకీర్, షైక్ బషీర్,షైక్ సాజిద్, షైక్ యాసీన్, షైక్ పాషి, షైక్ బల్లు, సోను, జమీర్, సమీర్, చోటు, షాహిద్, సమీర్ హుస్సేయిన్, షైక్ షహీద్దుసిన్, షైక్ షకీల్,సందు ప్రభాకర్, బొందిలి రాంబాబు, వనమా చిన్నబాబు, బొందిలి బాలు, అక్కల రాంబాబు, యేటా నాని, మసనం శరత్, కరుకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ వరంగల్ ఇన్‌స్పైర్ మానక్ - 2026 లో మరోసారి సత్తా చాటిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని

ఖమ్మం, నేటి శుభోదయ : స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని సి.హెచ్.అన్వితా ఇన్‌స్పైర్ మానక్-2023 పాల్గొని ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలలో విజయాన్ని సాధించి, జాతీయస్థాయికి ఎంపికైనది. మరోసారి జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ వరంగల్ నిర్వహించిన ఇన్‌స్పైర్ మానక్ మెంటార్‌షిప్ వర్క్‌షాప్-2026 నీట్ వరంగల్ లో తన ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ నీట్ వరంగల్ , సైంటిస్ట్ నీట్ ఇన్‌స్పైర్ మానక్ వారి నుండి సర్టిఫికెట్‌ను పొంది తన సత్తా చాటింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ఇన్‌స్పైర్ మానక్ మెంటార్‌షిప్ వర్క్‌షాప్-2026 నీట్ వరంగల్ లో ప్రదర్శించి ప్రతిభ చూపిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని సి.హెచ్.అన్వితను అభినందిస్తూ బహుళ అంతస్థుల భవనాలను నిర్మించే కార్మికులకు ఉపయోగపడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి పనులను సురక్షితంగా చేసుకోవడానికి వినూత్న ఆలోచనలతో సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఎంతో విలువైనది కార్మికులకు ఉపయోగకరమైనదని, విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపించే విధంగా విద్యాభోదన చేస్తున్నామని తెలియజేసి, విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వమే సమాధానం చెప్పాలి

- వైరా అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ : నవజాత శిశువులు, బాలింతల కోసం ప్రవేశపెట్టిన కేసిఆర్ కిట్ పథకం ఏమైంది? అని బిఆర్ ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి ప్రశ్నించారు. శనివారం నియోజకవర్గ పరిధిలో గల పలు గ్రామాల్లో ఆమె సుడి గాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన కేసిఆర్ కిట్లు ఎందుకు ఇవ్వడం లేదు? అని, పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారు? తెలిపారు.

తల్లీబిడ్డల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా?తల్లీబిడ్డల హక్కులను కాలరాయొద్దు అని పేర్కొన్నారు. కెసిఆర్ కిట్టు పథకాన్ని వెంటనే పునరుద్ధరించి లబ్ధిదారులకు అందించాలి అని తెలిపారు. ప్రజల తరపున ప్రశ్నిస్తాం, హక్కుల కోసం పోరాడతాం అని తెలిపారు. భారత్ రాష్ట్ర సమితి ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన, సీజ్ చేసిన 687 కిలోల గంజాయిని దహనం

ఖమ్మం, నేటి శుభోదయ : మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్‌పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

భరత్ భూషణ్ తివారి ఎన్‌కౌంటర్‌పై ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆందోళన

వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ :
బీహార్ రాష్ట్రంలోని భోజ్‌పూర్ జిల్లాకు చెందిన సోషల్ మీడియా కార్యకర్త భరత్ భూషణ్ తివారి ఎన్‌కౌంటర్ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ ఘటనపై ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, "ఇది ఎన్‌కౌంటర్ కాదు... ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్య" అని ఆరోపించారు.ఈ సందర్భంగా మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే స్వరాలను తుపాకీ గుళ్లతో అణచివేయడం అత్యంత ప్రమాదకర పరిణామం. నీతిమాలిన రాజకీయాల కోసం భావి భారత పౌరులను ఎన్‌కౌంటర్ల పేరిట బలితీసుకోవడం ఆమోదయోగ్యం కాదు" అని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాల్చి చంపేస్తారా... భూషణ్ తివారి బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తగా మంచి గుర్తింపు పొందారు. ఆ రాష్ట్రంలో ఏ సమస్య తలెత్తిన సోషల్ మీడియా వేదిక చేసుకుని ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించడమే తన ఉద్యోగంగా భావించి ఆ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న అవస్థలను నది పరివాహక ప్రాంత వాసులు పడుతున్న ఇబ్బందులను వరదలు, నదీ కోత, స్థానిక ప్రజల సమస్యలు వంటి అంశాలపై

సామాజిక మాధ్యమాల ద్వారా తరచూ నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ స్పందించేవారు ఇది నచ్చని ప్రభుత్వం తన దగ్గర తుపాకీ ఉంది అనే ఒక అభియోగంతో ఎన్కౌంటర్ చేయించడం ఎంతవరకు సమంజసం తప్పు చేస్తున్న ప్రభుత్వాలను ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు యువ సమాజం లో యువకులు ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరమా అందుకే ఈ ఎన్కౌంటర్ ఆ గ్రామస్తుల ఆందోళన అన్యాయంగా అక్రమంగా మాకు అండగా నిలబడ్డ యువకుడిని కాల్చి చంపాలని ఆ గ్రామస్తులు ఒక్క తాటిపై నిలిచి తివారికి అండగా నిలబడి ప్రశ్నిస్తున్నారు.ఎందుకు ఎన్‌కౌంటర్ జరిగింది?...పోలీసుల కథనం ప్రకారం, అక్రమ ఆయుధాల కేసులో ఆయనను అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో పోలీసులపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో మరణించినట్లు తెలిపారు. అయితే ఈ వాదనను భరత్ తివారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఖండిస్తూ, ఇది నకిలీ ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తున్నారు. నా కొడుకుకు ప్రశ్నించటమే తెలుసు గాని తుపాకులు అమ్ముకోవడం తెలవదని నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే నా బిడ్డను కాల్చి చంపారని ఆ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వాలను అన్యాయాలపై ప్రశ్నిస్తే ఇలా కాల్చి చెప్పడమేంటని ఆ కన్న తల్లిదండ్రులు ఇప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు పోలీసులు ఇందుకు విరుద్ధంగా తాను నిజంగానే తుపాకుల అమ్మి వాడని ఒకవేళ అలా అమ్మితే చట్టాలు ఉన్నాయి కదా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ ఇలా నేరుగా కాల్చే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారు అని ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రశ్నిస్తుంది. ఈ ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం హక్కున చేర్చుకోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు

నేటి నుంచి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ప్రతి 0-5 సంవత్సరాల చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో చుక్కలు వేయించండి

ఖమ్మం, నేటి శుభోదయ :
భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 28 నుండి 30, 2026 వరకు జిల్లాలో ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు.జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల బైవేలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ (బిఓపివి) అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వల్ల 2011 సంవత్సరం నుండి జిల్లాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని, ఈ విజయాన్ని కొనసాగించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం కోసం 950 పోలియో బూత్‌లు, 30 మొబైల్ బృందాలు, 30 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు 4,375 మంది సిబ్బంది, 108 మంది పర్యవేక్షకులు

మరియు 120 వాహనాలు వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1,31,642 మంది 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి అవసరమైన 1,44,000 బిఓపివి డోసులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.జూన్ 28 (ఆదివారం) నాడు సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు ప్రతి తల్లిదండ్రులు తమ 0–5 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని, ఆ రోజు బూత్‌కు రాలేని పిల్లలకు జూన్ 29 మరియు 30 తేదీలలో ఇంటింటికి వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయబడతాయని తెలిపారు.పిల్లలు ఇప్పటికే అన్ని టీకాలు తీసుకున్నా, ఆరోగ్యంగా ఉన్నా, గతంలో పల్స్ పోలియో చుక్కలు వేయించుకున్నా కూడా ఈసారి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని డా. డి. రామారావు, డి ఎం హెచ్ ఓ., ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ప్రతి చిన్నారికి రెండు చుక్కలు – పోలియో రహిత సమాజమే మన లక్ష్యం" అని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చినుకుల సాక్షిగా ప్రగతి అడుగులు

వానాకాలం రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారంగా వంతెనలు.. బీటీ రోడ్లు

ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ :
ఆకాశం నుంచి వర్షపు చినుకులు నేలను తాకుతున్నా వాతావరణం అనుకూలించకపోయినా లెక్కచేయకుండా, గ్రామీణ రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ప్రగతి బాట సాగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో శనివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఒకవైపు చిరుజల్లులు కురుస్తున్నా వర్షపు చినుకుల సాక్షిగానే దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో తండాలు, పల్లె ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే ఈ పనులను త్వరితగతిన మంజూరు చేయించామని పేర్కొన్నారు. వానలు పడుతున్నా ప్రజల కోసం ప్రగతి పనులు ఆపబోమని, అధికారులు కూడా అంతే వేగంతో నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.--- రూ. 16.13 కోట్లతో శంకుస్థాపనలు మంత్రి పొంగులేటి తన పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో, అలాగే జడ్పీ రోడ్డు నుండి కొత్తూరు – ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాల్ సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో జీళ్ళచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్ళే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రెండు వంతెనల (బ్రిడ్జిల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నిజయోజక, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్

పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అవకాశవాద లాలూచి రాజకీయం

ఖమ్మం, నేటి శుభోదయ : భద్రాచలం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం అక్షయ కన్వెంక్షన్ హాల్ నందు శనివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎమ్మెల్సీలు తాత మధుసూదన్,తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ లాలూచి రాజకీయం చేస్తున్నారని పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం పట్టణం ముంపునకు గురవుతుందని అలా జరగకుండా ముంపు నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీచినా, ఆ గాలిని తట్టుకుని నిలబడింది ఒక్క భద్రాచలం నియోజకవర్గం మాత్రమే. సీతారామ చంద్రస్వామి దయ ఇక్కడి బిఆర్ఎస్ పార్టీపై ఉంది. కానీ కొందరు అపకాశవాదులు పదవులు పొంది, ఆ తర్వాత గోడ దూకారు. ఇవాళ వారి పరిస్థితి ఎలా ఉందంటే, అటు కాంగ్రెస్‌లోనూ ఇటు బిఆర్ఎస్‌లోనూ చెప్పుకోలేని విధంగా ఉందన్నారు. సభల్లో కాంగ్రెస్ అంటూ, స్పీకర్ దగ్గరకు వచ్చేసరికి బిఆర్ఎస్ అని చెప్పుకుంటూ తొమ్మిది మంది లాలూచీ రాజకీయాలు చేస్తున్నారు. అందులో మన భద్రాచలం ఎమ్మెల్యే కూడా ఒకరు. కండువా వేసుకోలేదని సాకులు చెప్తున్నా, రేవంత్ రెడ్డి పక్కన నిలబడి ప్రచారం చేసినప్పుడు అది ఏ పార్టీ ప్రచారమో ప్రజలందరికీ తెలుసు. నిజంగా ధైర్యం ఉంటే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని నేను డిమాండ్ చేస్తున్నాను.భద్రాచలంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదు కానీ, ఇక్కడి ఎమ్మెల్యేల అభివృద్ధి మాత్రం అంబరాన్నంటింది. భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో ఇసుక దోపిడీ బహిరంగంగా సాగుతోంది. ఎడారుల్లో వచ్చే తుఫానులు ఇవాళ భద్రాచలంలో 'ఇసుక తుఫాను'లా మంత్రుల, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నడుస్తోంది. కోట్లాది రూపాయల ఇసుకను తరలిస్తూ రోడ్లన్నీ గుంతలమయం చేశారు. ఆసుపత్రికి వెళ్లే రోగులు, గిరిజన గ్రామాల ప్రజలు నడవలేని పరిస్థితి ఏర్పడింది. గిరిజన గ్రామాల్లో సొసైటీల ముసుగులో సొమ్మును దుర్వినియోగం చేస్తూ, సర్పంచులను మోసం చేస్తూ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో మంత్రుల ఆదాయం పెరిగింది తప్ప, రాష్ట్ర ఆదాయం, ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి.కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులు ఈ రెండున్నరేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. గిరిజన ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టింది.గతంలో గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు కట్టించిందో సమాధానం చెప్పాలి. గిరిజనులకు ఇచ్చిన పోడు భూముల పట్టాల విషయంలోనూ ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మన కార్యకర్తల కష్టాన్ని కాదని కేసిఆర్ గారికి మోసం చేసిన వారికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. మన జెండాను పట్టుకుని, ప్రజా పక్షాన పోరాడటమే బిఆర్ఎస్ పార్టీ ధర్మం. జయాపజయాలు దేవుడెరుగు, కానీ ప్రజల కోసం నిలబడటం మన బాధ్యత.ఇప్పుడు కాంగ్రెస్ సినిమా 'ఇంటర్వెల్' కి వచ్చింది. సినిమా ఫ్లాప్ అయిందని వారికే అర్థమైపోయింది. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం.ఈ క్రమంలో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్) ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా మీ ఓటును, మీ వార్డులోని ఓట్లను, మీ పార్టీ వారి ఓట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత బిఎల్ఏ (బిఎల్ఏ) లపై ఉంది.త్వరలోనే రాబోయే పార్టీ సభ్యత్వ నమోదు యాప్ పై కూడా శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి.కార్యకర్తలంతా గట్టిగా శ్రమించి పార్టీని బలోపేతం చేయాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాను భద్రాచలం గడ్డపై మళ్లీ ఎగరేయాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

: వనజీవి రామయ్య సతీమణి జానమ్మ

ఖమ్మం, నేటి శుభోదయ :
పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య సతీమణి జానమ్మ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం ఐ డి ఓ సి నందు పద్మశ్రీ వనజీవి రామయ్య సతీమణి జానమ్మ చేతుల మీదుగా వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ రామమూర్తి హాజరైయ్యారు. హార్టికల్చర్ అధికారి అనితశ్రీ ఈ కార్యక్రమంలో గార్డెన్ ఇన్చార్జి హసీన బేగం, సుబ్బారావు హాజరైయ్యారు . ఈ మొక్కలు ఐడిఓసి ముందు భాగంలో వేయడం జరిగింది. ఈ మొక్కలను రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి ఈ మొక్కల్ని ఐడిఓసికి పంపించడం జరిగింది.

జనసేన అరకు పార్లమెంట్ కమిటీలో బేడే సతీష్‌కు ప్రత్యేక స్థానం

- **చింతూరు యువకుడికి జనసేనలో కీలక గుర్తింపు**
- **పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తా బేడే సతీష్**

చింతూరు, నేటి శుభోదయ :
జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం అరకు పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ లో చింతూరు మండలానికి చెందిన యువ నాయకుడు బేడే సతీష్ ఎంపిక కావడం పట్ల జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ నాగబాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో రంపచోడవరం నియోజకవర్గం నుండి బేడే సతీష్‌కు అవకాశం కల్పించడం ఆయన పార్టీ పట్ల చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బేడే సతీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి, ఎమ్మెల్సీ నాగబాబు కి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల గుర్తింపు, సమాచార సేకరణలో నిజాయితీగా పనిచేస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు. జనసేన పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతంలో భాగంగా ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని, పార్టీ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తానని బేడే సతీష్ పేర్కొన్నారు.

సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమే

వైరా, నేటి శుభోదయ : సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని, ప్రపంచ దేశాలకు శత్రువు సామ్రాజ్యవాదమేనని, గ్లోబలైజేషన్ విఫలమైందనిలోకలైజేషన్ ప్రారంభమైందని, ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని, ప్రపంచ అభివృద్ధికి సామ్రాజ్యవాద శక్తులే నేడు అతిపెద్ద ప్రమాదంగా మారాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ పంక్షన్ హాల్ నందు సిపిఐ(ఎం) వైరా డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు గుండాల సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ రాజకీయ తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా తిమ్మారావుపేట సర్పంచ్ గుగులోత్ సుమల తను శాలువా కప్పి నున్నా నాగేశ్వరరావు అభినందించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు క్లాసులను ప్రారంభించి "జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు" అంశంపై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాని నుంచి బయటపడేందుకు అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి తీవ్ర ముప్పుగా మారాయని పేర్కొన్నారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తోందని, కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపడుతోందని విమర్శించారు. దీనివల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతోన్మాదం, కులవివక్ష, ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు రాజకీయంగా, సైద్ధాంతికంగా మరింత చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు... పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల బలోపేతం, కార్మిక–రైతు ఐక్యత సాధనలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. సాయంత్రం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పి. సోమయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలిచ్చి రెండున్నరేండ్లు గడిచినప్పటికీ, వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. దేశంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విసిగిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, కానీ ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజలను చైతన్యవంతం చేసి దశల వారీగా ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, ఏన్కూరు, కొణిజర్ల, సింగరేణి, వైరా రూరల్, కామేపల్లి మండలాల కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపల్లి నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి తిమ్మారావుపేట గ్రామం సర్పంచ్ గుగులోత్ సుమలత, పార్టీ నాయకులు ఏల్పుల రాములు, ఇటికల లెనిన్, కాలసాని సాయి, రేగళ్ల తిరుమలరావు, షేక్ జానీ, కాట్రేల బిక్షం, భూక్యా లచ్చు, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుని మాతృమూర్తికి ఘన నివాళి

- దశదినకర్మలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి బానోత్ కొండ

బోనకల్, నేటి శుభోదయ : బోనకల్ మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు రేగళ్ల శ్రీనివాసరావు మాతృమూర్తి రేగళ్ల వీరమ్మ దశదినకర్మ కార్యక్రమం శనివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి బానోత్ కొండ రేగళ్ల వీరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రేగళ్ల వీరమ్మ నిరాడంబర జీవనం, కుటుంబ విలువలు, సమాజం పట్ల చూపిన ఆదర్శప్రాయమైన జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రేగళ్ల వీరమ్మకు ఘన నివాళులర్పించారు.

ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టనుంది . తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైంది. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాలను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనుంది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు, సుమలత, శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలు ఒక పాఠశాల సేవలు అందించడం గొప్ప విషయం - నాదిర్ ఈ చినోయ్

సికింద్రాబాద్, నేటి శుభోదయ : నాలుగు దశాబ్దాలు ఒక పాఠశాల సేవలు అందించడం గొప్ప విషయం అని బి ఆర్ జె సి పార్శి హై స్కూల్ ట్రస్ట్ నాదిర్ ఈ చినోయ్ కొనియాడారు. శనివారం సికింద్రాబాద్ పార్క్ లేన్ లో గల బాయ్ రతన్ భాయ్ జె చినోయ్ (బి ఆర్ జె సి) పార్శి హై స్కూల్ హిందీ ఉపాధ్యాయులు పిఆర్ఓ ఎం వి వి సత్యనారాయణ పదవి విరమణ చేశారు ఈ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల ట్రస్ట్ నాదిర్ ఈ చినోయ్ మాట్లాడుతూ సత్యనారాయణ 1984లో ఈ పాఠశాలలో చేరినప్పటి నుండి పాఠశాలకు చెందిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యారని ఆయన హయాంలో బ్లాక్ బోర్డ్, వైట్ బోర్డ్ ల నుండి ఇప్పుడు డిజిటల్ బోర్డులకు రూపాంతరం చెందడాన్ని ఆయన చూశారన్నారు. హిందీ ఉపాధ్యాయునిగా, స్కౌట్ మాస్టర్ గా, ఎన్ సి సి మాస్టర్ గా, పి ఆర్ ఓ గా వివిధ హోదాలలో పాఠశాలకు చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధనాచారి మాట్లాడుతూ.... సత్యనారాయణ సేవలను ఎప్పుడూ గుర్తుంచుకుంటామని, ఆయన సూచనలు, సలహాలను అవసరమైన ప్పుడల్లా తీసుకుంటామన్నారు. స్కూల్ అల్యూమిని చైర్మన్ చీర సత్యనారాయణ మాట్లాడుతూ.... స్కూల్ నుంచి వెళ్లిపోయిన తర్వాత తిరిగి తమను స్కూల్ అభి వృద్ధిలో పాల్గొనే విధంగా అల్యూమిని ఏర్పాటు చేసిన సత్యనారాయణ సార్ ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఇతర స్టాఫ్ ఆయనను ఘనంగా సత్కరించారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ : గొల్లగూడెం రాజన్నపేట కాలనీలో మోహర్రం (పీర్ల పండుగ)వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అష్ట ర్థానాలు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి, పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగిం పుతో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహిం చారు. కులమ తాలకు అతీతంగా హిందూముస్లింలు తమ సోదరభావంతో దట్టీలు పండ్లు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ మేరకు పలు గ్రామాల్లో నెలకొ నగా, పండుగ వేడుకలు ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో ముగిశాయి.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

కొణిజర్ల, నేటి శుభోదయ : కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామం హజ్రత్ హసన్, హుస్సేన్ల త్యాగానికి ప్రతీకగా నిర్వహించే మొహరం పర్వ దిన వేడుకలు అమ్మపాలెం రాజ్య తండా, చివరి రోజు సందర్భంగా ఊరేగింపు శుక్రవారం ఘనంగా జరిగాయి. మొహరం చివరి రోజు సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీర్లను మేళతాళాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. తదితర గ్రామాల్లో కులమతాలకు అతీతంగా ప్రజలు వేడుకల్లో పాల్గొని సామర స్యాన్ని చాటారు. పీర్ల గుండం వద్ద పురుషులు సంప్రదాయ అసోయ్ దుల ఆటలో ఉత్సా హంగా పాల్గొనగా, పీర్ల చావడి వద్ద మహిళలు నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పీర్ల గుండాల వద్ద భక్తులు మొక్కలు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొహరం వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి, ఐక్యత, సామరస్య భావాలను చాటారు.

చంద్రబాబు మాటలు విని తెలంగాణ నీటి హక్కులు హరిస్తే రేవంత్ రెడ్డిని భవిష్యత్తు తరాలు క్షమించవు

ఖమ్మం, నేటి శుభోదయ : భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఏపీ సీఎం చంద్రబాబు చెప్పినట్టు విని తెలం గాణకి రావాల్సిన కృష్ణా, గోదావరి నదీజలాల హక్కులను పోగొ ట్టుకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు అని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి పువ్వాడ హితవు పలికారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అయితే భద్రాచలం పట్టణం ముంపుకు గురయ్యే అవకాశం ఉందని గతంలో తాను మంత్రిగా ఇదే అంశాన్ని లేవనెత్తానని గుర్తు చేశారు. 2028-29 లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి 50 లక్షల క్యూ సెక్కుల నీటిని ఆంధ్ర ప్రాంత ప్రజలకు అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అంటున్నారని కనీసం భద్రాచలం ముంపు సమస్య మీద సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకున్న దాఖలాలు లేవని కనీసం నష్టంపై సమీక్ష కూడా చేయలేదని మండిపడ్డారు. పోలవరం వలన భద్రాచ లంలో ముంపు సమస్యపై సమగ్ర సర్వే చేసి నివారణ చర్యలు తీసుకో వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ముంపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి

చీమ కుట్టినట్టు కూడా లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక అని ఖమ్మం జిల్లా ప్రజలకు రైతులకు వరప్రదాయని లాంటిదని ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీతారామ ప్రాజెక్టుని కేసీఆర్ రూప కల్పన చేశారన్నారు. నదీజలాల హక్కులు సాధించాలంటే గిరిజన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో విధుల్లో కనిపించని వైద్యులు

- **సెల్ ఫోన్లకు అతుక్కుపోయి, ఓపి నమోదు, మందుల పంపిణీ, ఇతర వైద్య సేవలపైనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**
- **డాక్టర్లకు వత్తాసు పలుకుతూ అన్ని తానై వ్యవహా-రిస్తున్న అవుట్సోర్సింగ్ శానిటేషన్ సూపర్వైజర్**
- **పేరుకు పెద్ద ఆస్పత్రి వైద్యులు ఎక్కడ అంటూ ప్రశ్నిస్తు , సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానం తో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ : పేదల ఆరోగ్య సంరక్షణ కు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని లక్ష్యంతో వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కోట్ల రూపాయలతో ప్రభు త్వఆస్పత్రులు నిర్మించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుంటే ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బ తీసే విధంగా పలువురు వైద్యులు తమకు ఇష్టం వచ్చినప్పుడు ఆస్పత్రికి రావడం తూతూ మంత్రంగా రోగులను పరీక్షించి సొంత పనులనుసక్కపెట్టుకునేందుకు వెళ్తున్నారు. మండల కేంద్రం కల్లూరు లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 10.50 కోట్ల రూపాయలతో 30 పడకల ఆసుపత్రిని సర్వహంగులతో అధునాతనంగా నిర్మించడం జరిగింది.ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదీన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో అట్టహాసంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభిం చడం జరిగింది. ప్రస్తుతం డిప్యూటేషన్ పై ఆసుపత్రి సూపరింటెండ్ గా జనరల్ సర్జన్ గా వైద్యులుబి రమేష్, మరో ఇద్దరు మత్తు డాక్టరు, ఎంబి బిఎస్ వైద్యులు డిప్యూటేషన్ పై సేవలందిస్తున్నారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది , నర్సులు వైద్య సిబ్బంది, ఫార్మసి సిబ్బంది, ల్యాబ్ తదితర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇదే తరుణంలో జూన్ నెల 19వ తేదీన కల్లూరు పర్యటనకు విచ్చేసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై దయానంద్ కల్లూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శిం చారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియమకంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తామని తెలియజే యడం జరిగింది. రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదు పాయాలు, ఎంతమంది వైద్యులు , వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తు న్నారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాల గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం డిప్యూటేషన్ మీదనే వైద్యులు పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో వైద్యులను నియమిం చాలని, ఎక్సరే, స్కానింగ్, ఈసీజీ, ల్యాబ్ మెటీరియల్, ఇతర మౌలిక సదుపాయాలు వంటి సౌకర్యాలు కల్పించాలని ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి వైద్యులు పలువురు ప్రజా ప్రతినిధులు తీసుకెళ్లడం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం తాము కృషి చేస్తాం ప్రస్తుతం ఉన్న వైద్యులు వైద్య సిబ్బంది ప్రజల పట్ల గౌరవప్రదంగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించడం జరిగింది.అధికారులు ప్రజాప్రతిని ధులు వచ్చినప్పుడు హడావుడి చేసే వైద్యులు తదుపరి రోజుల్లో విధులకు హాజరు కాకుండా డుమ్మా కొడుతూ వైద్య సేవలు అందించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవల కోసం ఆసుపత్రికి వెళ్లిన రోగులకు ఓపి నమోదు , మందుల పంపిణీ, ఇంజక్షన్లు, ఇతర సేవలు అందించే కొంతమంది సిబ్బంది ఇస్తానుసారంగా వ్యవహరిస్తూ సెల్ఫోన్లకు అతుక్కుపోయి ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమాధానం చెప్పటం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. కొంతమంది శానిటేషన్ వైద్య సిబ్బంది డాక్టర్లు అందుబాటులో లేనప్పటికిని ఇప్పుడే వచ్చి వెళ్లారు ,మళ్ళీ వస్తారు అంటూ సమాధానం చెప్తున్నారని ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకమైన ఓ వ్యక్తి శానిటేషన్ సూపర్వై జర్ గా కొనసాగుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆస్పత్రికి ఎవరెవరు వస్తున్నారు డాక్టర్ గురించి వాకప్ చేస్తున్నారా, విధుల్లో సిబ్బంది వ్యవహార తీరు తదితర విషయాలను విధులకు రాని డాక్టర్లకు చేరవేస్తూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అన్ని తానే వ్యవహరిస్తూ తనను ఎవరు ఏమి చేయలేరు అంటూ ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పై ప్రత్యేక నిఘా పెట్టి విధులకు డుమ్మా కొడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పేషెంట్ల పట్ల, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు చేపట్టాలని, సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తూ అన్నీ తానై వ్యవహరిస్తున్న వ్యక్తిని తొలగించాలని ప్రజలు కోరుతు న్నారు. ఇప్పటికైనా 24 గంటలు వైద్య సేవలు అందించాల్సిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రతిరోజు వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సెల్ ఫోన్లు అతుక్కుపోయి రోగులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలోనే సాధ్యం : యలమద్ది

ఖమ్మం , నేటి శుభోదయ : బడి వయసు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని పి ఆర్ పి ఏ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి), మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ పేర్కొన్నారు. నెమలి పూరి తండా పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు యల మద్ది వెంకటేశ్వర్లు (వైవి) ఆర్థిక సహకారంతో 40 నూతన బ్యాగులను అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట సందర్భంగా ఈ విద్యా సంవత్సరం నూతనంగా 14 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించడం గొప్ప అభినందనీయమని పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు సునావత్ వెంకన్న, అజ్మీర రాము లను ప్రశంసించారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు హాజరు అయ్యేవిధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ కార్యక మంలో గ్రామ సర్పంచ్ బలరాం నాయక్ ఏ ఏ పీ సి చైర్మన్ జి బుజ్జి కాంప్లెక్స్ హెచ్ఎం జి సత్యం సిఆర్పి రమేష్ , హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు ఏపూరి నాగే శ్వరరావు, పి. కొండలరావు, ఎం. సీతారామయ్య, వి జగన్ మోహన్ రావు,

మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

వరంగల్, నేటి శుభోదయ : దేశ విద్యావ్యవస్థలోని సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఛత్రోం కీ గూంజ్ పేరుతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కొరివి పరమేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో చాత్రోంకి గూంజ్ నిరసన కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ అయ్యూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లాండ రమేష్, 20వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, విచ్చేసి చాత్రోంకి గూంజ్ కార్యక్రమంలో పాల్గొని మీడియా సమావేశం మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఏ పరీక్షలు చేపట్టిన పేపర్ లీక్ ల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వం యొక్క విధివిధానాలపై వ్యతిరేకిస్తూ గత నెలలో జరిగిన నీట్ పరీక్షా పేపర్ లిక్ పై ఎంతోమంది విద్యార్థుల జీవితాలను అందాకారంలోకి నెట్టేసిన కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అధేవిధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ధర్మేంద్ర ప్రధాను రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో విరినిరిగా రైళ్లు పడతా ఉంటే రాజీనామా చేసిన నేతలు కాంగ్రెస్ మంత్రులు ఉన్నారు కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి నాయకులు మహిళలు నిరసించిన విద్యార్థులు నిరసించిన పదవులను అంటిపెట్టుకొని ఉండడం

నిజంగా కూడా సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. అదేవిధంగా యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న నరేంద్ర మోడీ అమిత్ షాలు వెంటనే రాజీనామా చేసి ప్రజలకు, విద్యార్థులకు బేసిరత్తుగా క్షమాపణ చెప్పాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బస్వరాజ్ శ్రీమన్,కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ గౌడ్ కరాటే ప్రభాకర్, గోరంటాల రాజు, కాంగ్రెస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారగాని మురళి,జన్ను రవి జన్ను వేణు,సింగారం చిరంజీవి పెండ్యాల కొమురయ్య,మార్తా ఆంజనేయులు, వెల్దండి లక్ష్మణ్, బూర నటరాజు లక్ష్మీనారాయణ గజ్జల లింగమూర్తి,తోట బాలరాజు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

మంచిగా చదివి ప్రయోజకులు కావాలి

ఖమ్మం, నేటి శుభోదయ : పాఠశాల విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల కోరారు.శనివారం స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాధమికోన్నత పాఠశాల విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసింది.వర కూటి దావీదు, పుష్ప రాఘవమ్మ జ్ఞాపకార్థం మేరి ఏసుపాదం, చంద్రశేఖర్ ల సౌజన్యంతో నోటుపుస్తకాలు పంపణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్, ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారుకార్యక్రమంలో ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా కార్యదర్శి తాడి అంజలి, కన్నెకంటి కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీనాయక్, ఉపాధ్యాయులు రామానజాచార్యులు, లావణ్య, షబానా బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

90 బస్సులు, 4,500 వేల మంది మహిళలు

- ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సభకు పిలవండి

నేలకొండపల్లి, నేటి శుభోదయ :
ఈ నెల 30 న జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. స్థానిక రైతు వేదిక లో శనివారం పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శులు, గ్రామదీపికలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం సభ కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28, 29 న జరిగే 150 స్టాళ్లతో ఎగ్జిబిషన్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలం లోని ఐకేపీ నుంచి 90 బస్సులలో 4,500 వేల మంది మహిళ సంఘుల సభ్యులు తరలిరావాలని సూచించారు. విస్తృత ప్రచారం లో భాగంగా 'ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సభ కు

రావాలని ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీయం సురేంద ర్బాబు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, మండల వ్యవసాయాధికారి యం.రాధ, పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డు పంపిణీ చేసిన టౌన్ ఏసీపీ

ఖమ్మం, నేటి శుభోదయ : గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసైన వారికి కౌన్సెలింగ్‌తో పాటు ఇండోర్ క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణ మూర్తి అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వున్న డీ-అడిక్షన్, పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ పొందుతున్న బాధితులకు మానసిక ఉల్లాసం కోసం ప్రభుత్వం అందజేసిన క్యారామ్ బోర్డును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ, బాధితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డులు, ఇండోర్ గేమ్స్‌ను పంపిణీ చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వైద్యులు, కౌన్సిలింగ్ బృందం పాల్గొన్నారు.

సీఎం సభ కు యువత తరలిరావాలి

- యువజన కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్

నేలకొండపల్లి, నేటి శుభోదయ :
ఈ నెల 30 న జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాధ సభ కు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని యువజన కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతకాని మండలం లోని జగన్నాధపురం వద్ద జరిగే సభ కు సీఎం రేవంత్రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. యువత ప్రతీ గ్రామం నుంచి సభకు రావటంతో పాటు వాలంటీర్ గా పని చేయాలని సూచించారు. జిల్లాలో మంత్రుల సమక్షంలో జరిగే సభ కు కనీసం 2.50 లక్షల మంది రానున్నారని తెలిపారు. సభ విజయవంతం కోసం గ్రామాలలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ లు నిర్వహించాలని సూచించారు. పాలేరు డివిజన్. లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో యువజన కాంగ్రెస్సత్తా చాటాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యువత కు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. అదే విధంగా 28,29 తేదిలలో జరిగే వ్యవసాయ స్టాల్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం

చేసేందుకు రైతులను తరలించాల్సిన బాధ్యత యువత తీసుకోవాలని సూచించారు.

ఏసీబీకి చిక్కిన

బాణపురం పంచాయతీ సెక్రటరీ

ఖమ్మం, నేటి శుభోదయ : తమ్మిశెట్టి సురేష్, పంచాయతీ సెక్రటరీ ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణపురంలో చిన్న షెడ్ వేస్తుంటే, దానికి ఇంటి నెంబర్, బిల్డింగ్ పర్మిషన్ కోసం రైతు వేదిక వద్ద రూ 25 వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ దాడి చేసి పట్టుకున్నారు.కోరుతున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

: ఎస్ఐ సంతోష్ కుమార్

చింతూరు, నేటి శుభోదయ :
భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని (నషా ముక్త భారత్ అభియాన్) మత్తు పదార్థాలు లేని భారతదేశం అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతున్నందున జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,ఎ ఎస్పి హేమంత్, సి ఐ గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు చింతూరు లోని డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు శనివారం ఎస్సై మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని, వాటి ద్వారా బానిస కావద్దని విద్యార్థులకు సూచించారు. అలాగే గంజాయి, సేవించటం, అమ్మడం, రవాణా చేయడం, రవాణా చేసే వారికి సహకరించడం నేరమన్నారు. గంజాయి అమ్మేవారు ఎవరైనా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారతదేశ పౌరులని,యువత పై రాబోయే కాలంలో ఆధార పడి ఉందని, కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. కాలేజీలో విద్యార్థినులపై ఈవ్ టీజింగ్ కు పాల్పడరాదని అలా చేస్తే నేరం అవుతుందని అన్నారు. అలాగే విద్యార్థినులపై లైంగిక దాడులకు గురవుతున్నారని అలాంటి సంఘటనలు ఏమన్నా జరిగితే తన దృష్టికి తేవాలన్నారు. అలాగే మహిళలపై గృహ

హింస కు గురైతే తలయిజయోలన్నారు. మత్తు పదార్థాల జోలిక వెళ్లబోమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ మురళి శేఖర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ శకుంతల,కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్లు ఆనంద్, మౌనిక మేడం, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ అప్పనమ్మ, తెలుగు లెక్చరర్ లక్షి , బోటనీ డిపార్ట్మెంట్ లెక్చరర్ పద్మ తదిత రులు పాల్గొన్నారు.

చిన్నారులను అశ్వీరదించిన నూతి

ఖమ్మం, నేటి శుభోదయ : యువజన కాంగ్రెస్ నాయకులు జడ వినయ్, ప్రియ దంపతుల చిన్న కుమార్తె చిరంజీవి హన్విత మొదటి పుట్టిన రోజు కార్యక్రమానికి హాజరై చిన్నారి హన్విత జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్ , జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్ , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ , జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్ , జిల్లా కార్యదర్శి కొట్టే రాజశేఖర్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ , యువజన కాంగ్రెస్ నాయకులు పంది రాజు గౌడ్ లు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి : అఖిల గౌడ్

ఖమ్మం, నేటి శుభోదయ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు విద్యార్థినులకి న్యాయ, సామజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల మహిళా సాధికారిత విభాగం, జిల్లా అబ్కారి శాఖ ఆధ్వర్యంలో శనివారం సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్పెషల్ జ్యూడిషయల్ క్లాస్ 1 ఆఫీసర్ జి. అఖిల గౌడ్ విచ్చేసి మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై విద్యార్థినులకి అవగాహనని కలిగించారు. జిల్లా కోర్టు న్యాయవాదులయిన లలిత, కళ్యాణి విద్యార్థినులకి ఆన్లైన్ మోసాలు, మోసపూరితమైన అసభ్యకరమైన ప్రవర్తన ల నుండి న్యాయ శాఖ సహాయం తో ఏ విధంగా తమని తాము రక్షించుకోవచ్చో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ . జె. రామారావు, మహిళా సాధికారిక విభాగ కన్వీనర్ జి. సావిత్రి, కళాశాల అధ్యాపకులు డా. రవిశంకర్, డా. శ్యామలదేవి, మల్లేశం, శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది జానకిరామ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



కామేపల్లి, నేటి శుభోదయ : కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోదరుడు మేకల మల్లికార్జునరావు – నాగలక్ష్మి (ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కొమ్మినేపల్లి)ల కుమారుడు మేకల ముత్తయ్య – శైలజ (ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన చంద్రకాని నాగయ్య నీలమ్మ ల కూతురు)వివాహం పండితాపురం స్థానిక ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,వారి సతీమణి కోరం లక్ష్మి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్, సుడా వైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మలిబాబు యాదవ్ –అన్నపూర్ణ దంపతులు,మండల పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు జిల్లా పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, అఖిల భారతమహాసభ జిల్లాఅధ్యక్షులు చిలకల వెంకటనరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పుచ్చకాయ వెంకటేశ్వర్లు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, నర్సయ్య యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మేకల లక్ష్మీనారాయణ దంపతులు, మేకల మహేష్ బాబు దంపతులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి అన్యోన్య దాంపత్యంతో కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు,తోటకూరి శివయ్య,ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ గబ్రు నాయక్,సర్పంచ్ ధరావత్ అనురాధ,ఇమ్మడి రామనాదం,మాజీ ఉపసర్పంచ్ ధరావతులాలు, షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, చల్లపెద్ద మల్లయ్య,బండి ఉపేందర్ దేరంగుల తిరపయ్య, బాధవత్ నాగరాజు,చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మొగిలి శ్రీను, గుగులోతు రవి, ధరావత్ హరిచంద్ర, మరియు ప్రముఖులు తదితరులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రైతుల్లో విశ్వనీయత కోల్పోతున్న ప్రభుత్వం

- విలేకరుల సమావేశంలో సి.పి.ఐ నేత బాగం

ఖమ్మం, నేటి శుభోదయ : ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలుసంపూర్ణంగా పూర్తిచేయక పోవడంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల విశ్వనీయత సన్నగిల్లుతున్నదని సి.పి.ఐ నేత,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు తెలిపారు. రైతుల్లో ఉన్న అసంతృప్తి అగ్రహంగా మారక ముందే రైతులకు సంబంధించిన పథకాలను పూర్తి చేయడంతోపాటు, ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జనవనరులుగా వున్న సీతారామ ప్రాజెక్టు ఎప్పటి లోగా పూర్తిచేస్తారో రైతు ఆశీ ర్వాద సభ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సి.పి.ఐ గోదావరి నీటిని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అందించాలని అనేక చారిత్రక సమరశీల పోరాటాలను నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రారంభమైందని, ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత అది సీతారామ ప్రాజెక్టుగా రూపాంతరం చెందిందన్నారు. రూ.11300 కోట్ల అంచనాలతో ప్రారంభమైన సీతారామ అంచెలంచలుగా పెరిగి నిర్మాణం వ్యయం 19365 కోట్లకు చేరిందని ప్రభుత్వాలు మారుతున్నాయని సీతారామ పూర్తికావడం లేదన్నారు. కొన్ని ఫ్యాకేజీలలో పనులు ఇంకా ప్రారంభం కాలేదని పంట కాలువల త్రవ్వకాలకు ఇటీవలే టెండర్లు పూర్తిచేశారని హేమంతరావు తెలిపారు. కాంగ్రెస్ మూడు బడ్జెట్లలతో కలిపి రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. పూర్తిస్థాయిలో బడ్జెట్ను కేటాయించి కాలయాపన లేకుండా సీతారామాను పూర్తి చేసి ఏదు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లింక్ కెనాల్ పై ఉన్న శ్రద్ధ సీతారామాపై స్థానిక మంత్రులకు లేదన్నారు. రైతు బరోసా రైతు రుణమాఫీ పంటల బీమా విషయంలో ఈ ప్రభత్వం మాట తప్పడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉందన్నారు. రుణమాఫీకి సంబంధించి విడుదల చేసి జి.ఓలో 2 లక్షల రుణం పైపడిన రైతుల రుణాలు సైతం మాఫీ చేస్తామని చెప్పారని ఎందుకు చేయలేదోఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రైతు బరోసా ఇప్పటికే రెండు సార్లు పూర్తిగా ఎగవేసి గత రబీలో రెండు ఎకరాలతో సరిపుచ్చారన్నారు. ఆశీర్వాద సభలో రైతు బరోసా అర్హత కలిగిన రైతులందరికీ పూర్తిస్థాయిలో అందిస్తేనే అది ఆశీర్వాద సభ అవుతుందని హేమంతరావు తెలిపారు. ఐరోసాపై స్పష్టత ఇవ్వనిఈ ప్రభుత్వం ఇప్పడైన పూర్తి స్థాయిలో ఇస్తుందా అనే అనుమానం వస్తుందని దేవుళ్ళపై ప్రమాణం చేసి ఈ హామీలైన పూర్తిస్థాయిలో అమలు పర్చాలన్నారు. ఏ రాష్ట్రంలోను పంటల బీమా లేకుండా లేదని, పంటల భీమా పథకాన్ని తక్షణం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.మొక్కజొన్నడబ్బులు, ధాన్యం బోనస్ లు ఇవ్వాలని, అన్నిరకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని, గత ప్రభుత్వం మాదిగా కాకుండా పేదలకు నివాస్థల పట్టాలు పంపిణీచేయాలన్నారు. ఖమ్మంజిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని, గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోవాలన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ వైకరి ఆక్షేపనీయమన్నారు. ఆరు గ్యారంటీలను అమలుచేయాలన్నారు. భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కరించినప్పుడే ఆశ్వీరదసభ ఫలితముంటుందన్నారు. సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని, నాగార్జున సాగర్ కాలువలను ఖమ్మంనగరంలో కొందరు ధనవంతులు ఆక్రమించారని, ఆక్రమణలను తొలగించాలని లేని పక్షంలో పేదల పక్షాన ఆందోళన చేబడుతామన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి దర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవింద రావు, బి.జి. క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిలో ఫేవరెట్ టాయ్ డే

ఖమ్మం, నేటి శుభోదయ : స్థానిక త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు వారికి ఇష్టమైన బొమ్మలు సేకరించి వాటి యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ "ఫేవరెట్ టాయ్ డే" గా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పిల్లలు తమకు అత్యంత ఇష్టమైన బొమ్మలని గుర్తు చేసుకుంటూ, దానితో వారికున్న అనుబంధాన్ని, మధురమైన జ్ఞాపకాలను పంచుకునే ప్రత్యేక రోజు అని, దీని ద్వారా ఆనందం, సృజనాత్మకత, మరియు ఊహాశక్తి నైపుణ్యాలు పెంపొందుతాయని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ టాయ్ డే వలన పిల్లలలో ఆటల ద్వారా నేర్చుకునే అవకాశం పెరుగుతుందని, స్నేహితులతో తమకిష్టమైన బొమ్మలని పంచుకోవడం ద్వారా సహకార భావం స్నేహభావం పెంపొందుతాయని తెలియజేశారు. పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ స్వప్న మాట్లాడుతూ ఈ టాయ్ డే ద్వారా పిల్లలకు బొమ్మలను సంరక్షించడం, జాగ్రత్తగా ఉపయోగించడం వంటి మంచి అలవాట్లు అలవడతాయని, బొమ్మలు కేవలం ఆట వస్తువులే కాదని, పిల్లల ఊహలకు రెక్కలు తొడిగే స్నేహితులని, వారి అభివృద్ధికి తోడ్పడే గురువులని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ ఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్, చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య హక్కుల సాధనకై కరపత్రం విడుదల

ఖమ్మం, నేటి శుభోదయ : వివిధ కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న అసంఘటిత రంగ కార్మికుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రూపొందించిన ప్రత్యేక అవగాహన కరపత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు శనివారం ఖమ్మంలో విడుదల చేశారు. ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్, (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తన సిబ్బంది , ముఖ్య అనుచరులతో కలిసి ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విడుదల చేసిన కరపత్రంలో కుల వృత్తి కార్మికుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన పలు కీలకమైన అంశాలను ప్రధానంగా పొందుపరిచారు. తరతరాలుగా శారీరక శ్రమను నమ్ముకుని సమాజానికి సేవలు అందిస్తున్న రజక, నాయిబ్రాహ్మణ, చేనేత, గీత కార్మికులు, వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు మరియు ఇతర అసంఘటిత రంగాల పేదలు తమ పని వాతావరణం కారణంగా తీవ్రమైన వృత్తి పరమైన వ్యాధుల బారిన పడుతున్నారని అందులో వివరించారు. లంగ్స్ సమస్యలు, చర్మ వ్యాధులు, కండరాలు, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధపడుతున్న పేద కార్మికులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉచిత ఆరోగ్య బీమా పథకాలైన 'ఆరోగ్యశ్రీ', ఆయుష్మాన్ భారత్ 'పీఎం–జేఏవై' లలో ఈ వృత్తి వ్యాధులను తక్షణమే చేర్చాలని కరపత్రం ద్వారా డిమాండ్ చేశారు.ఈ మేరకు సమస్యల తీవ్రతను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు అందజేసి, ఈ అంశాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా డాక్టర్ జీవీ విజ్ఞప్తి చేశారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు దంపతులను డాక్టర్ జీవీ శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గజ్జల శ్రీనివాస్, అరుణ్ కుమార్, రాయల శ్రీకాంత్, ఆత్మకూరి నాగేశ్వరరావు, గంజర్ల శ్రీకాంత్, మణికాంత్ తదితరులు పాల్గొని కరపత్ర ప్రచారానికి తమ మద్దతును ప్రకటించారు.

హెలెన్ కిల్లర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

నేరేడ్ మెట్, నేటి శుభోదయ : హెలెన్ కిల్లర్ 146వ జయంతి వేడుకలను నేరేడ్మెట్లోని హెలెన్ కిల్లర్ విద్యాసంస్థలో శనివారం ఘనంగా నిర్వహించారు. హెలెన్ కిల్లర్ విద్యాసంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, ఎన్పీఆర్డీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.గత నాలుగేళ్లుగా పఠాన్ రమీజాబీ పేరిట ఉత్తమ సేవలందించిన అధ్యాపకులకు నగదు బహుమతులు అందజేసి సత్కరించారు. 34 ఏళ్లుగా సేవలందిస్తున్న సత్యవతి దేవి, గీతలను ఘనంగా సన్మానించారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు, నగదు ప్రోత్సాహకాలను ప్రిన్సిపాల్ పఠాన్ సాజిదా ఖాన్ అందజేశారు.సంస్థ చైర్మన్ పఠాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ హెలెన్ కిల్లర్ జీవిత గాథ దివ్యాంగులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు వెంకట్, ఎన్పీఆర్డీ కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ఆరుముగం, లెనిన్ బాబు, అంజయ్య, గౌసుద్దీన్, బిక్షపతి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన వరంగల్ క్రిస్టియన్ సొసైటీ నాయకులు

వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ : వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత మీసాల ప్రకాష్ నియమితులైన సందర్భంగా వరంగల్ తూర్పు 27వ డివిజన్ వెంకట్రామ జంక్షన్ నందు దయానంద కాలనీలో శనివారం వరంగల్ క్రిస్టియన్ సొసైటీ అధ్యక్షులు రెవ. గంధం అరుణ్ జేమ్స్ ఆధ్వర్యంలో మీసాల ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు.అనంతరం అరుణ్ జేమ్స్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ గా సేవలందించి అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు అలాగే కాంగ్రెస్ మట్టికి విధేయుడుగా కట్టుబడి ఉండి కేంద్ర రాష్ట్ర ప్రతి రాజకీయ నాయకుల మన్ననలు పొందుతూ నగర ప్రజలకు సామాజిక సేవా ఇస్తున్నటువంటి నాయకుడు అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సేవా కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. మంత్రి కొండా సురేఖ, కొండా మురళిలకు ఆప్తుడిగా ఉన్న ప్రకాష్‌కు ఈ పదవి దక్కడంపై వరంగల్ క్రిస్టియన్ సొసైటీ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ సెక్రటరీ రెవ. ఎమ్మెస్ రాజు, వరంగల్ సొసైటీ ట్రెజరర్. ఎం

గాబ్రియల్ పాల్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ సాల్మన్ రాజ్,వైస్ ప్రెసిడెంట్ పోలేపాక కరుణ్ శ్రావణ్,జన్ను థామస్, మడిపల్లి లేవి,ఐత ప్రవీణ్ కుమార్,పి ప్రభుదాస్, మరియు కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్,మడిపల్లి అమృత రావు,బూర సురేష్, దొడు నాగరాజు,సర్దార్ జెస్సర్ సింగ్,బూర మహేందరర్ మరియు పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా తమ్మలి రమేష్ కుమార్ సదాశివపేట ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ : ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుంది. ఇటీవల జరిగిన సంఘం సమావేశంలో శ్రీ తమ్మలి రమేష్ కుమార్ గారిని ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన వైస్ ప్రెసిడెంట్ తమ్మలి రమేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల పెద్దలకు, సంఘం నాయకులకు, బంధుమిత్రులకు పేరుపేరునా హృదయ

పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "సంఘం అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. తమ్మలి కులస్తుల సంక్షేమం, ఐక్యత కోసం కష్టపడడానికి నేను సిద్ధంగా ఉన్నాను. సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో నా వంతు పాత్రను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తాను" అని ఆయన స్పష్టం చేశారు. నూతన కార్యవర్గం ఏర్పాటుతో సంఘంలో నూతనోత్సాహం నెలకొందని, రాబోయే రోజుల్లో కులస్తుల సమస్యల పరిష్కారానికి, యువత అభివృద్ధికి కృషి చేస్తామని సంఘం పెద్దలు తెలిపారు.

కవిత ప్రతిపాదించిన తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం - పిట్ల విజయలక్ష్మి

నేరేడ్ మేట్, నేటి శుభోదయ : తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రతిపాదించిన పాంచజన్య సూత్రాలే పార్టీ కార్యాచరణకు దిక్సూచిగా నిలుస్తాయని, వాటిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నాయకురాలు పిట్ల విజయలక్ష్మి పిలుపునిచ్చారు.మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్మెట్ చౌరస్తాలో శనివారం తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన పిట్ల విజయలక్ష్మి , తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, యువతకు ఉపాధి కల్పన, మహిళా సాధికారతకు ప్రాధాన్యత కల్పించడం వంటి పాంచజన్య సూత్రాల ఆధారంగానే పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు.ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని, తెలంగాణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. పార్టీ ఆశయాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని

సూచించారు.అనంతరం పిట్ల విజయలక్ష్మి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 మంది నాయకులు, యువకులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కొత్తగా చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు భోజనాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి, కుల శ్రీనివాస్, మేక లలిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

: నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం, నేటి శుభోదయ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. శనివారం మధిర నియోజకవర్గం, చింతకాని మండలం జగన్నాధపురం సి క్రాస్ రోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని రైతు సోదరులు అందరు ఈనెల 28,29,30 న జరిగే మెగా రైతు మేళాను వినియోగించుకోవాలని ప్రజా ప్రభుత్వం రైతు మేళాలో 150 పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయం,ఉద్యానవనం,పశుసంవర్ధక,మత్స్య, పాల ఉత్పత్తి సేంద్రియ వ్యవసాయం,వ్యవసాయ యాంత్రీకరణ,ఆధునిక సాగు పద్ధతులు విలువ ఆధారిత ఉత్పత్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.అదే విధంగా 30 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా జనార్దన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులుకన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ బండేల నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం - ఇంటింటికీ చేరిన రాజ్యలక్ష్మి

నేరేడ్ మెట్,
నేటి శుభోదయ :

ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు కొనసాగేందుకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి శుక్రవారం ఇంటింటికీ పర్యటించి ఓటర్ల వివరాలను పరిశీలించారు.కాకతీయ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, వినోభా నగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలు 239, 240, 241 పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరికి అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని వివరించారు. అర్హత ఉన్న ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ప్రజలకు వివరించి, తమ వివరాలను సకాలంలో ధ్రువీకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్ఏ అధికారి తిరుమలదేవి, బీజేపీ నాయకులు మల్లేష్, సాయి సురేష్, సుమలత, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మృతి కి సంతాపం

నేలకొండపల్లి, నేటి శుభోదయ :



ఇల్లందు మాజీ శాసనసభ్యులు వంగా సుబ్బారావు మృతి పట్ల తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ సంతాపం ను ప్రకటించారు. శనివారం సంతాప ప్రకటన ను విడుదల చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే గా 1972-78 కాలంలో పని చేశారని పేర్కొన్నారు. ఆయన ఎమ్మెల్యే గా కాకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేసిన గొప్ప నాయుకుడు అన్నారు. ప్రజా నాయకుడిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. సంతాపం ప్రకటించిన వారిలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి అనంతు సత్యనారాయణ, తుమ్మా ధనమూర్తి, తాతా హనుమంతరావు తదితరులు సంతాపం ను ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మలీదు ను పరామర్శించిన సాదిక్ అలీ

ఖమ్మం, నేటి శుభోదయ :

ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం సిపిఐ ఎంఎల్ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరావు ని శనివారం పరామర్శించిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సాదిక్ అలి. ఇటీవల హైదరాబాదులో వైద్యంలో భాగంగా వెన్నెముక కు సంబంధించిన చేయించుకుని ఇంటి వద్ద కోలుకుంటున్న మలీదు నాగేశ్వరరావు ను వారి స్వగృహం నందు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగేశ్వరరావు అనాదిగా ఎమ్మెల్యే పార్టీ భావజాలంతో ఎర్రజెండాల బాటన పనిచేసే పేదల పక్షాన పోరాడి కాచిరాజు గూడెం ఎంపీటీసీగా, సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించాలని వారు త్వరగా కోలుకొని ఇంకా ప్రజలతో మమేకమై సేవలందించాలని సాధిక్ అలీ ఆకాంక్షించారు.

ఎల్నినో ఎఫెక్ట్.. ఎండిపోతున్న ఆశలు

కార్తులు గడిచినా కరుణించని వరుణుడు.. ఖరీఫ్ సాగుపై నీలినీడలు

చిన్నంబావి, నేటి శుభోదయ :

ఎల్నినో ప్రభావంతో చిన్నంబావి మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతన్నను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ఊపందుకోవాల్సిన సమయంలో ఆకాశం మబ్బులతో కాకుండా ఎండలతోనే పలకరిస్తుండటంతో రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. కార్తులు గడుస్తున్నా వరుణుడు కనికరించకపోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.వర్షాలపై ఆశ పెట్టుకుని ఇప్పటికే విత్తనాలు చల్లిన రైతులు పంటల భవితవ్యంపై దిగులు చెందుతున్నారు. పొలాల్లో తగినంత తేమ లేక మొలకెత్తిన పంటలు ఎండుముఖం పడుతుండగా, మరికొందరు రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తూ విత్తనాలు వేయలేని పరిస్థితి నెలకొంది. పెట్టుబడులు పెట్టినా ఫలితం ఏమవుతుందోనన్న ఆందోళన రైతులను వెంటాడుతోంది.ఇప్పటికైనా విస్తారంగా వర్షాలు కురవకపోతే ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు రైతులకు భారీ ఆర్థిక నష్టం తప్పదని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. "వరుణుడు కరుణిస్తేనే పంటలు గట్టెక్కుతాయి.. లేకుంటే ఈ సీజన్ రైతన్నకు మరో పరీక్షగానే మిగిలిపోతుంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చత్రపతి శివాజీ నేటి తరానికి ఆదర్శం.

ఏన్కూర్, నేటి శుభోదయ : ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏన్కూర్ మండల కేంద్రంలో శనివారం 'హిందూ సామ్రాజ్య దివస్' వేడుకలను హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి కమిటీ సభ్యులు, స్థానిక యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశ చరిత్రలో శివాజీ మహారాజ్ సాధించిన విజయాలను, ఆయన చూపిన శౌర్య పరాక్రమాలను ఈ సందర్భంగా నిర్వాహకులు స్మరించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా హిందూ సేవా సమితి కార్యకర్తలు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై', 'భారత్ మాతా కీ జై' అంటూ కార్యకర్తలు చేసిన జాతీయవాద నినాదాలతో ఏన్కూర్ పురవీధులు మారుమోగాయి. హిందూ సామ్రాజ్య స్థాపనలో శివాజీ మహారాజ్ పాత్రను నేటి తరానికి చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హిందూ సేవా సమితి ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఉత్సాహవంతులైన కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

చింతకుంటపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం – 160 మందికి ఆరోగ్య పరీక్షలు

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండలంలోని చింతకుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. షాద్‌నగర్ విజయ కార్డియాక్ హాస్పిటల్‌కు చెందిన డా. చందులాల్ రాథోడ్, డా. శివ, డా. రెడ్యానాయక్‌ల బృందం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు.శిబిరంలో మొత్తం 160 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 60 మందికి రక్తపోటు (బీపీ), 50 మందికి షుగర్, 10 మందికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అలాగే కంటి సమస్యలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలను కూడా నిపుణులు పరిశీలించి తగిన సలహాలు ఇచ్చారు.గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించామని సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, కళమ్మ, జంగయ్య, నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రివేణి లో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం

ఖమ్మం, నేటి శుభోదయ : త్రివేణి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశం ద్వారా డ్రగ్స్ కు "నో" చెప్పండి, ఆరోగ్యానికి, ఆనందానికి, ఉజ్వల భవిష్యత్తుకి "ఎస్" చెప్పండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పాల్గొని డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక, జీవితాలపై చూపే దుష్ప్రభావాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని తెలియజేశారు. పాఠశాల సి ఓ అడ్మిన్ అప్పారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాలను దెబ్బతీయటమే కాకుండా విద్య ఉపాధి కుటుంబ బంధాలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శ్రీహరి, ఏ ఎస్ ఐ అశోక్, పాఠశాల సెంట్రల్ ఐఐటీ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ సరిత, క్యాంపస్ ఇన్చార్జ్ వంశీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని విద్యాలయాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. 5.40కోట్ల టీజీఐఐసీ సీఎస్ఆర్ నిధులు!

- ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్మాణానికి రూ. 4 కోట్లు
- గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణానికి రూ. 75లక్షలు
- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం - రూ. 15లక్షలు
- తారా డిగ్రీ కాలేజీలో ప్రహరీ నిర్మాణం కోసం - రూ. 50లక్షలు
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ : సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వం పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో టీజీఐఐసీ నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.5.40కోట్లు అందాయి. నిధులతో ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో రూ. 4కోట్లు వెచ్చించి హాస్టల్ నిర్మించనున్నారు. రూ. 75 లక్షలతో గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం రూ. 75 లక్షలు వెచ్చించనున్నారు. తార డిగ్రీ కళాశాలలో ప్రహరీ నిర్మాణం కోసం ఇందులో నుంచి రూ. 50లక్షలు కేటాయించారు. ఈ పనులకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు సంగీత మహేష్, సుష్మిత, రవి నాయక్, శ్రీకాంత్ గౌడ్, ప్రీతి, ఎక్స్ అఫీషియో మెంబర్స్ బబ్బు, శివుడు, యశోద, సోహైల్, ఆరిఫ్ లతో పాటు ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ అరుణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సునీత, తారా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ, ఎడ్యుకేషనల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్ర ను కేకే కమిటీని ఏర్పాటు చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్ట్ సంఘం ఆధ్వర్యంలో 101 కార్లతో శ్రీ జోగులాంబ పుణ్య క్షేత్రానికి (టియుఎఫ్) తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్ట్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్ట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.పి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 29వ తారీకు సోమవారం చేపట్టిన సంకల్ప యాత్రకు తెలంగాణ నలుమూల నుంచి కార్లతో బయలుదేరి తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , లింగనబోయిన సతీశ , కలోత్ రవిచంద్ర చౌహాన్ , మేలవెల్లి వెంకటేశ్వర రావు , రెడ్డే బోయిన వరలక్షి , గాజుల రవి కుమార్ , భుక్య శ్రీనివాస్ నాయక్ , వసీం ఖాన్ , బురాన్ , ఆసిఫ్ , అల్లిక సంతోష్ యాదవ్ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ఉపేందర్ , వేముల సతీష్ , స్వరూప రెడ్డి , కమలమ్మ , ధనలక్షి , యక లక్ష్మి పాల్గొన్నారు .

సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నయం కమ్యూనిజమే

ఏన్కూర్, నేటి శుభోదయ : ప్రస్తుత అంతర్జాతీయ సామాజిక, ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ప్రపంచ దేశాల శాంతికి, సమగ్ర అభివృద్ధికి సామ్రాజ్యవాద శక్తులే అతిపెద్ద ప్రమాదంగా మారాయని, ఈ దోపిడీ వ్యవస్థకు ఏకైక ప్రత్యామ్నయం కమ్యూనిజమేనని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ) విధానాలు పూర్తిగా విఫలమవడంతో ప్రస్తుతం లోకలైజేషన్ (స్థానికీకరణ) ప్రక్రియ ఊపందుకుంటుందని ఆయన విశ్లేషించారు. శనివారం ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) వైరా డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గుండాల సత్యనారాయణ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిమ్మారావుపేట సర్పంచ్ గుగులోత్ సుమలతను నున్నా నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం "జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు" అనే అంశంపై రాజకీయ తరగతులను ప్రారంభిస్తూ నున్నా నాగేశ్వరరావు సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాని నుంచి బయటపడేందుకు అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలు విధిస్తూ ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని మండిపడ్డారు. దేశీయంగా కేంద్ర ప్రభుత్వం పూర్తి కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తోందని, కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని విమర్శించారు. ఈ ప్రజావ్యతిరేక విధానాల వల్ల కార్మికులు, రైతులు, యువత, మహిళలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే పాలకులు మతోన్మాదం, కుల వివక్ష, ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు రాజకీయంగా, సైద్ధాంతికంగా చైతన్యవంతమై, శాస్త్రీయ దృక్పథంతో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.సమగ్ర అధ్యయనంతో గ్రామాల్లో స్థానిక సమస్యలను గుర్తించి దశలవారీగా ఉద్యమాలను నిర్మించాలని పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పి. సోమయ్య పిలుపునిచ్చారు. సాయంత్రం జరిగిన సెషన్‌లో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపిస్తే, నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతుంటే, మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు అల్లాడుతున్నా పాలకులకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రాజకీయ శిక్షణా తరగతుల కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వివిధ కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు (ఏన్కూరు), చెరుకుమల్లి కుటుంబరావు (కొణిజర్ల), కుందనపల్లి నరేంద్ర (సింగరేణి), బాణాల శ్రీనివాసరావు (వైరా రూరల్), అంబటి శ్రీనివాసరెడ్డి (కామేపల్లి) పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు ఏల్పుల రాములు, ఇటికల లెనిన్, కాలసాని సాయి, రేగళ్ల తిరుమలరావు, షేక్ జానీ, కాట్రేల బిక్షం, భూక్యా లచ్చుతో పాటు డివిజన్, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఆర్టీసీ డిపో నుండి గానుగాపూర్ కి ప్రత్యేక బస్సు

షాద్నగర్, నేటి శుభోదయ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) షాద్‌నగర్ డిపో ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శన యాత్రకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.ఈ ప్రత్యేక యాత్ర జూన్ 29, 2026 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు షాద్‌నగర్ డిపో నుంచి బయలుదేరి గానుగాపూర్ చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో జూన్ 30 ఉదయం 5 గంటలకు గానుగాపూర్ నుంచి బయలుదేరి షాద్‌నగర్‌కు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడికి కేవలం రూ.700 టికెట్ చార్జీగా నిర్ణయించారు. అయితే పలహారం, భోజనం, వసతి తదితర ఖర్చులను భక్తులు స్వయంగా భరించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ప్రత్యేక యాత్రలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డిపో అధికారులు కోరారు.టికెట్ బుకింగ్ మరియు వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9959226287, 9182645281, 9440838985, 9491166785

నిరసన తెలిపిన ఉద్యోగులు, సిబ్బంది

ఖమ్మం, నేటి శుభోదయ : తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ యూనియన్ ఖమ్మం జిల్లా పక్షాన జాతీయ క్షయ నివారణ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ ఉద్యోగులకు గత నాలుగు సంవత్సరాలుగా పిఓఎల్ పెట్రోల్ ఎలవెన్సెస్, డేటా ఎలివేన్స్ ఎఫ్ టి ఏ తదితర బిల్లులు రాకపోవడం నీ నిరసిస్తూ ఈరోజు డిస్టిక్ టీబీ కంట్రోల్ ఆఫీస్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తదనంతనం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు కి వినతి పత్రం అందించడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా తక్షణం ప్రభుత్వం స్పందించి పిఓఎల్ లేదా ఇతర బిల్లులు విడుదల చేయని యెడల నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపడతామని జిల్లా వైద్యాధికారి కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు, కార్యదర్శి ఎన్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ట్రెజరర్ శివ, సభ్యులు ఉపేందర్, విజయ్ కుమారి, ఇందిరా, ఇమామ్, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

దేశంలో సన్నగిల్లుతున్న 'సమాఖ్య' స్ఫూర్తి

- డా. అయాచితం శ్రీధర్

వనపర్తి జిల్లా, నేటి శుభోదయ :
దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సమాఖ్య స్ఫూర్తికి రాజకీయ రూపాలైన ప్రాంతీయ పార్టీల ఉనికి నానాటికి ప్రశ్నార్థకమవున్నది. ఏక కేంద్ర రాజకీయాల వైపు దేశం వడివడిగా అడుగు లేస్తున్నది. వైవిధ్య భరితమైన ప్రాంతాలు జాతులు, మతాలు, కులాల సమాహారమైన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వ భావనలకు దూరమైపోతున్నది. స్వాతంత్ర్యం వచ్చాక రెండు దశాబ్దాల పాటు కాంగ్రెస్ ఏకచ్ఛత్ర పరిపాలన కొనసాగింది. 1967 నుండి ప్రాంతీయ అస్తిత్వ రాజకీయ శక్తులు నానాటికి బలపడుతూ వచ్చాయి. దేశ రాజకీయాలను శాసించే స్థితికి చేరుకున్నాయి. కానీ గత పుష్కర కాలంగా నానాటికి నీరసించి పోతున్నాయి. ఆసేతు శీతాచలం విస్తరించి ఏకఛత్ర అధికార ప్రతిష్టాపన కోసం బీజేపీ చతుర్విధోపాయాలతో ముందుకు సాగుతున్నది. దేశానికి సారధ్యం వహించేది ఆ రెండు పార్టీలేనా మూడవ ప్రత్యామ్నాయం ఇక ముగిసిన అధ్యాయమేనా అన్న విచికిత్స ప్రజలను కలవర పెడుతోంది.79 ఏళ్ల స్వతంత్ర భారత ప్రస్థానంలో కాంగ్రెస్‌కు చెందిన నెహ్రూ, లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ఆరుగురు ప్రధానులు 54 ఏండ్లు పరిపాలిస్తే, బీజేపీకి చెందిన వాజపేయి, మోడీ పద్దెనిమిదేండ్లు (మోడీ పదవీకాలం ఇంకా ముగియలేదు) పాలించారు. ఈ రెండు పార్టీలకు చెందని మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్, వీపీ సింగ్, చంద్ర శేఖర్, దేవగౌడ, గుజ్రాల్ ప్రధా నులుగా పరిపాలించిన మొత్తం కాలం కేవలం ఏడేండ్లు. దేశంలో బీజేపీ, కాంగ్రెసేతర ప్రధానులు అధికారంలో బతికి బట్టకట్టడం అంత సులభం కాదని ఆ గణాంకాలు చెప్తున్నాయి. 1989-2009 మధ్యలో జరిగిన ఏడు సాధారణ ఎన్నికల్లో బీజేపీ,కాంగ్రెస్ మెజార్టీ సాధించలేదు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలే కొలువు తీరాయి. మిత్రపక్ష పార్టీల దయాదాక్షిణ్యాల పైనే ఆధారపడి కొనసాగాయి. పాతికేళ్ల తర్వాత మోడీ నాయకత్వంలో బీజేపీ 2014, 2019లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సాధించి సొంత కాళ్లమీద నిలబడగలిగే స్థాయికి ఎదిగింది. దీనికి కారణాలనేకం. ఆరెస్సెస్ పాత్ర, హిందూత్వ వాదం, కార్పొరేట్ల సహకారం కాదనలేం. కానీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీ దక్కలేదు.మిత్ర పక్ష ప్రాంతీయ పార్టీల అండతో రెండేండ్లు నెట్టుకొచ్చింది. అయితే 1999లో వాజపేయి ప్రభుత్వం జయలలిత మద్దతు ఉపసంహరించడంతో కేవలం ఒక్కఓటు తేడాతో ఓడిపోయి 13 నెలలకే కూలిపోయిన పీడకలను బీజేపీ ఇంకా మరచిపోలేదు. వర్తమాన మోడీ ప్రభుత్వానికి ప్రధాన మద్దతు దారులైన చంద్రబాబు, నితీష్ ఎప్పుడు పుట్టి ముంచుతారోనన్న అనుమానంతో వారిని బీజేపీ నమ్మడం లేదు. ఇద్దరికీ వివిధ సందర్భాల్లో బీజేపీ కూటమి నుంచి వైదొలిగిన చరిత్ర ఉంది.అందుకనే ప్రత్యర్థి ప్రాంతీయ పార్టీలను చీల్చడం ద్వారా రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజార్టీకి చేరువైన బీజేపీ అదే ఫార్ములా ఉపయోగించి లోక్‌సభలో సొంతంగా మెజార్టీ సాధించడం కోసం దూకుడు పెంచింది. ప్రాంతీయ పార్టీల ధ్వంస రచనకు ఉపక్రమించింది. ఆ దెబ్బకు శివసేన, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ ఖకావికలమైపోయాయి. మరికొన్ని పార్టీలకు అదే వరుసలో ప్రమాదం పొంచి ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయి.ఒకప్పటి కాంగ్రెస్‌లాగా ఇప్పుడు బీజేపీ ఏక కేంద్ర రాజకీయాధికార వ్యవస్థ కోసం డబులింజన్ సర్కార్ ధ్యేయంగా నడుం బిగించింది. అందుకోసం మోడీ-అమిత్ షా ద్వయం బహుముఖ పథక రచన చేస్తున్నది. తొలుత ప్రాంతీయ పార్టీలతో పొత్తు కలుపుకొని కాలక్రమంలో బలపడి పైచేయి సాధించడం. అధికారాన్ని లాక్కోవడం. బలమైన ప్రాంతీయ పార్టీలను చీల్చివిలీనం చేసుకోవడం, నయనా భయానా దారికి రాని ప్రాంతీయ పార్టీల నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం, సోషల్ మీడియా వేదికగా విపరీతమైన దుష్ప్రచారానికి ఒడి కట్టడం, విభేదించిన వారిని హిందుత్వ వ్యతిరేకులనే ముద్ర వేయడం, ఇలా సామబేధదాన దండోపాయాలతో ఒక్కొక్క రాష్ట్రాన్ని హస్తగతం చేసుకుంటూ వస్తున్నది. ఇటీవల చూస్తుండగా మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో ప్రాంతీయ పార్టీల దశాబ్దాల ఆధిపత్యానికి గండి కొట్టి అధికారం కైవసం చేసుకున్న బీజేపీని నిలువరించడానికి ఒక మూడో ప్రత్యామ్నాయం తప్పదని పరిణామాలు ఘోషిస్తున్నాయి. కాంగ్రెస్ ను ఆదిశగా ఊహించలేం. ఇప్పుడు బీజేపీ చేస్తున్నదే ఒకప్పుడు కాంగ్రెస్ చేసింది.చింత చచ్చినా పులుపు చావదు అన్నట్లు కాంగ్రెస్ స్వార్థం కోసం మిత్రపక్ష ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడా నికి ఏ మాత్రం వెనుకాడడం లేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్‌పై లేనిపోని అపనిందలు మోపింది. తమిళనాడులో డీఎంకేను చొరస్తాలో వదిలేసింది. రాష్ట్రస్థాయిలో తాత్కాలిక లబ్ధి కోసం మిత్రపక్షాలను దూరం చేసుకుంటున్న కాంగ్రెస్ వైఖరి పరోక్షంగా ప్రత్యర్థి బీజేపీ బలోపేతానికి ఉపయోగపడుతున్నది.ప్రాంతీయ పార్టీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఏం మాట్లాడినా అది జాతి సమైక్యత సమగ్రతలకు భంగం కలిగిస్తున్నట్లు, దేశభక్తి రాహిత్యమైనట్లు, దేశ అస్తిత్వానికి ప్రమాదకరమైనట్లు బీజేపీ ఒకబూచిని చూపిస్తున్నది. అవసరమైనప్పుడు అవే పార్టీలను అక్కున చేర్చుకుని పబ్బం గడుపుకుంటున్నది. ఇందిరమ్మ రాజీవ్ ప్రాణ త్యాగాలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్, పాకిస్తాన్ బంగ్లాదేశ్ అడ్డుపెట్టుకొని బీజేపీ ప్రత్యర్థి పార్టీలను దబాయిం చడానికి అలవాటు పడిపోయాయి. కేంద్రంలో అధికార వారసులం తామేనని, తమ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వాలు మాత్రమే మనగలుగుతాయని, తమకు మద్దతివ్వడం తప్ప ప్రాంతీయ పార్టీలకు మరో దారి లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి.ఇక రాష్ట్రాల విషయానికొస్తే ప్రాంతీయ పార్టీలకు తమ పొత్తు అనివార్యమన్న వాతావరణం కల్పించాయి. రెండు పార్టీలకు సమాన దూరంలో కొనసాగుతున్న ప్రధాన ప్రాంతీయ పార్టీలు బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ వంటి వేళ్లమీద లెక్క పెట్టగలిగే పార్టీలు ఏటికి ఎదురీదుతున్నాయి. మిగతావన్నీ బీజేపీ లేదా కాంగ్రెస్ ఏదో ఒక జాతీయ పార్టీ శిబిరాల్లో తలదాచుకుంటున్నాయి. ఈ విశాల భారతావనిలో ప్రధాని అభ్యర్థులు ఎవరంటే మోడీ, రాహుల్ తప్ప మరో పేరు వినిపించని శూన్యం ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు తమ తమ పంతాలు పట్టింపులు, స్వాతిశయాలు వదిలి ఉమ్మడి ప్రణాళికతో ఒక్కతాటి మీదికి వస్తే కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవడం అసాధ్యమేమీ కాదు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా కేంద్రంలో అధికారం లోకి రావడం అంత సులభం కాదు. అందుకే విభజించి పాలించే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నాయి. సాంకేతికంగా ఎన్నికల కమిషన్ జాబితాలో మరో నాలుగు జాతీయ పార్టీలు ఉన్నప్పటికీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థితిలో లేవు. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ 1977 లో అన్ని పార్టీలను ఒక్క తాటి మీద తెచ్చి జనతా పార్టీ తరఫున ఒకే గుర్తు మీద పోటీ చేసి తొలిసారిగా కేంద్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించారు.80వ దశకంలో ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్ సంకీర్ణానికి నాయకత్వం వహించి లోక్‌సభలోని 543 స్థానాల్లో సొంతంగా 414సంఖ్యా బలమున్న కాంగ్రెస్‌ను గద్దె దించి మలివిజయం సాధించారు. దేవేగౌడ, గుజ్రాల్ ప్రభుత్వాలు (1996-98) మూడో ప్రత్యామ్నాయంగా కాకుండా కాంగ్రెస్ మద్దతుతో స్వల్పకాలం అధికారంలో ఉన్నాయి. దశాబ్దాలపాటు తలవంచని ప్రాంతీయ శక్తులకు కాంగ్రెస్ ఒకటే ప్రత్యర్థి. ఆ స్థానంలో ఇప్పుడు బీజేపీ కొత్తగా వచ్చి చేరింది. అయితే నాటికంటే నేడు ప్రాంతీయ పార్టీలు బలోపేతమ య్యాయి. అవి ప్రజాస్వామ్య, లౌకిక వాద, సామాజిక న్యాయాలు ఎజెండాగా సంఘటితం కావాలి. అందుకోసం కాంగ్రెస్ పట్టు విడుపులు ప్రదర్శించాలి. బీజేపీకి వ్యతిరేకంగా కొనసాగుతున్న భావ సారూప్య పార్టీలతో గల శత్రువైరుధ్యాలను పక్కన పెట్టాలి. ఆ మౌలిక సూత్రాన్ని విస్మరించి దీర్ఘకాలిక లక్ష్యం లేకుండా రాష్ట్రాల్లో తక్షణ ఫలితాలు ఆశించి బీజేపీ వ్యతిరేక శక్తులను దూరం చేసుకుంటూ పోతే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం సాధ్యం కాదు. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న బీజేపీ నిలువరించడానికి మూడవ ప్రత్యామ్నాయంగా ముందుకొచ్చే ప్రాంతీయ శక్తులకు కాంగ్రెస్ సహా ఇతర జాతీయ పార్టీలు యధాశక్తి సహకరించాలి

కళాశాల ఘనంగా నూతన ప్రిన్సిపల్ కు సన్మానం

తలకొండపల్లి, నేటి శుభోదయ : తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన చరణ్ చారి కి తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతన ప్రిన్సిపల్ చరణ్ చారి కళాశాల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతి, మరియు విద్యా ప్రమాణాల పెంపుదల పై తమ దృష్టిని,భవిష్యత్ ప్రణాళికతో తలకొండపల్లి ప్రభుత్వ కళాశాల మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ దోమ మోహన్ రెడ్డి,కాలేజీ లెక్చరర్స్ వార్డు సభ్యులు పోతుగంటి జంగయ్య,తిరుమని రవి గౌడ్, నాయిని లక్ష్మకాంత్ గౌడ్, నాయకులు కటికెల లింగం యాదవ్,రాజు రెడ్డి, తిరుమణి రవి గౌడ్,దుగ్గాపురం రవి,తదితరులు పాల్గొన్నారు..

సుబ్లేడులో 2795 మందికి పోలియో చుక్కలు

ఖమ్మం, నేటి శుభోదయ : సుబ్లేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2795 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వైద్యాధికారి బి వసుంధర తెలిపారు. పోలియో కార్యక్రమం సందర్భంగా శనివారం సుబ్లేడు లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సుబ్లేడు పి హెచ్ సి పరిధిలో 2 రూట్లలో 23 బూతులు ఏర్పాటుచేశామని వాటిలో మొత్తం 5ఏళ్ళ లోపు 2795 మంది పిల్లలున్నట్టు గుర్తించామని చెప్పారు. వీరందరికీ వ్యాక్సిన్ వేసేందుకు గాను మొదటిరోజు బుతుల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. టార్గెట్ ప్రకారం 2795 మందికి పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రతీ బూతులో ఉదయం పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మొదలవుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఆయుష్ డాక్టర్ సుందర్, సూపర్ వైజర్లు మాధవి, కుమారి, పర్మానిస్ట్ గంధాసిరి లింగమూర్తి, స్టాఫ్ నర్సులు స్వరూపరాణి, సుందరి సిబ్బంది ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

రంపచోడవరం నియోజకవర్గంపై జనసేన ప్రత్యేక దృష్టి

చింతూరు, నేటి శుభోదయ : అరకు పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమాచార సేకరణ కమిటీ సమావేశం విజయవాడ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విశాలాక్షి, వరలక్షి , అప్పారావుతో పాటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడు సతీష్ బేడే కీలకంగా పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా, వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యకర్తల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందించే బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని చర్చించారు. ఈ సందర్భంగా సతీష్ బేడే మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త వివరాలు పార్టీ దృష్టికి చేరేలా సమాచార సేకరణ ప్రక్రియను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో జనసేనను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తతో సమన్వయంగా పనిచేస్తామని చెప్పారు. సంప్రదించవలసిన మొబైల్ నంబర్ 9676610098 రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలమైన నాయకత్వంతో ముందుకు తీసుకెళ్లేందుకు పవన్ కళ్యాణ్ ఇచ్చిన దిశానిర్దేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు తాటికొండ రాజేంద్ర, గుర్రం సాయి, కోడె రవిబాబు, విష్ణు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు గుర్తింపు కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

ఖమ్మం, నేటి శుభోదయ : పేదల పక్షాన పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను నిలువరించలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల అనుసరిస్తున్న వైఖరి –ఆక్షేపణీయమని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారిని అమానుషంగా తొలగించడమే కాకుండా వారికి మద్దతుగా నిలిచిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు వామపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుడిసెలు తొలగించిన పేదలకు తక్షణం ప్రత్యామ్నాయ స్థలాలను చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూనంనేనితో పాటు వామపక్ష నేతల అరెస్టుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని సురేష్ తెలిపారు. గతంలో పేదలను విస్మరించిన ప్రభుత్వాలు ఏ పరిస్థితి ఎదురైందో ఈ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి ఎదురవుతుందన్నారు. వందల ఎకరాలు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం తలదాచుకునేందుకు గుడిసెలు వేసుకున్న వారి పట్ల మాత్రం నిర్దాయగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఖమ్మంలో పేదలను ప్రభుత్వ స్థలాల నుండి తరలించి పెద్దలు అక్రమించుకుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో జిల్లా అధికారులు సమాధానం చెప్పాలన్నారు. నివాస స్థలాలను ప్రభుత్వమే కేటాయించాలని లేని పక్షంలో పేదలను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ – నేతృత్వంలో ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు.

జన్నారం ఎస్సైని సన్మానించిన ఎంఈఓ, బిఆర్ఎస్ నాయకులు

- **రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్**

వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ : మంచిర్యాల జిల్లా జన్నారం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గుర్రం ఉదయ్ కిరణ్ ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) చిలువేరు సురేందర్, మరియు పురపాలక మున్సిపల్ పరకాల పట్టణ సంస్థ బీఆర్ఎస్ పార్టీ పట్టణ 18వ వార్డు అధ్యక్షులు బొట్ల నరేష్, టిఆర్ఎస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షులు ఏకు రఘుపతి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ సహాయకార్యదర్శి ఏకు ఈశ్వర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒంటేరు బాబు పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కోరే యాదయ్య మృత్తి పట్ల నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిందం శ్రీశైలం

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెదిన కోరే యాదయ్య ఈవిషయం తె లుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరుట్ల గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే యాదయ్య నివాసానికి చేరుకొని యాదయ్య మృత దేహం పై పూల మాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ప్రాగాఢ సానుభూతి తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు యాదయ్య కుటుంబానికి అండగా ఉంటుంది అని అన్నారు ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గ రాములు కోరే బాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రావులభాష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మరసురేష్ మానిపాటి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగల పరమేష్ దా సరమోని అశోక్ ముదిరాజ్ తదిత రులు పాల్గొన్నారు.

హెచ్ ఆర్ డి పాఠశాల తీరుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని హెచ్ ఆర్ డి పాఠశాల యాజమాన్యంపై విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులకు నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్ యూనిఫామ్స్ ◌ిక్రియించడం ద్వారా విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల తరంగ్ ఆరోపించారు.పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు నిర్వహించడం తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే చర్య అని విమర్శించారు. విద్యాసంస్థలు విద్యాబోధనకే పరిమితం కావాలని, వ్యాపార కార్యకలాపాలకు వేదికలుగా మారడం ఆందోళనకరమని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల అవసరాలను అవకాశంగా తీసుకుని లాభార్జనే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బేఖాతరు చేస్తున్నాయని శ్రీకాంత్ మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేయడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు.పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. తల్లిదండ్రులు కూడా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా బలవంతపు కొనుగోళ్లకు గురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సంఘం సూచించింది.అయితే,ఎస్ఎఫ్ఐ చేసిన ఈ ఆరోపణలపై మ్యాగ్నెట్ పాఠశాల యాజమాన్యం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.అధికారులు విచారణ అనంతరం వాస్తవ పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ మంచాల మండల కార్యదర్శి రామ్ చరణ్ మండల అధ్యక్షులు బన్నీ, బిట్టు విక్రమ్ ,దితరులు పాల్గొన్నారు.

జూలై 10న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వీఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంక టేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణ పనులు బ్రహ్మాండంగా శరవేగంగా జరుగుతు న్నాయి విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి దగ్గర ఉండి అయ్యప్పస్వామి దేవాలయ పనులను చేయి స్తున్నాడు ఈప్రాంతంలో ఎక్కడ లేని విధంగా ఆరుట్ల గ్రామంలోని అయ్యప్పస్వామి దేవాలయం విశాలమైనప్రదేశంలో అన్ని అంగులతో18 మెట్లతో అయ్యప్పస్వామి దేవాలయం ఎలా ఉండాలో అలా తీర్చిదిద్దుతూ అందమైన ముఖద్వారాల నిర్మాణం శబరిలో అయ్యప్ప దేవాలయం చూడగా నే ఎలా అని పిస్తుందో అలా ఉండేలా తీర్చిదిద్దుతూ బ్రహ్మాండంగా నిర్మిస్తున్నారు అయ్యప్పస్వామి దేవాలయం పక్కనే కంఠమహేశ్వరస్వామి దేవాలయం పెద్దమ్మ దేవాలయం బీరప్ప దేవాలయం వీర బ్రహ్మంగారి దేవాలయం కాశీ విశ్వేశ్వర శివలింగం లాంటి దేవాల యాలు ఉన్నాయి అన్ని దేవాలయాలు ఒకే చోట ఉండడంతో గ్రామప్రజలు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు దగ్గరుండి అ య్యప్పస్వామి దేవాలయం నిర్మాణం చేయిస్తున్న విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి కి అయ్యప్ప భక్తులు అభినందనలు తెలుపుతు సంతోషంవ్యక్తం చేస్తున్నారు జూలై 10వ తేదీ రోజు అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది అయ్యప్ప భక్తులు ప్రజలు పెద్దఎత్తున హాజరై అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాలుపంచుకోవాలని అని అయ్యప్ప భక్తు లు ఓప్రకట నలో తెలిపారు.

బిఎల్వోలకు సహకరించండి.. ఓటర్ వివరాలు అందించండి

షాద్నగర్, నేటి శుభోదయ : ప్రతి ఒక్క ఓటరు బిఎల్వో లకు ఓటర్ వివరాలు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్,చింతగట్టు తాండ,కొడిచెర్ల,కొడిచెర్ల తాండ,ఇముల నర్వ,ఎస్ బి పల్లి లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఎన్యుమరేషన్ ఫామ్స్ ను అందజేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములయ్యేలా అధికారులు ఈ కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫామ్ అందజేయాలని బిఎల్ఓ లను కోరారు.ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ లో మ్యాపింగ్ అయినట్లు అయితే అన్ని వివరాలు సరి చూసుకొని సంతకం చేసి ఫోటోను అంటించి బిఎల్ఓలకు అందజేయాల న్నారు.మ్యాపింగ్ కాని వారు కూడా 2002 ఓటరు జాబితాలో పేరు చూసుకొని ఎనిమినేషన్ ఫామ్ పూర్తిగా నింపి అందజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ గుప్తా,కొర్ర రవి,బాబు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమరూరులో పశువులకు 'లంపీ స్కిన్' నివారణ టీకాలు..!

చిన్నంబావి, నేటి శుభోదయ : వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమరూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ (LSD) నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు లంపీ వ్యాధి నిరోధక టీకాలను వేశారు.

వ్యాధి లక్షణాలపై అవగాహన:
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశువైద్యాధికారులు మాట్లాడుతూ.. లంపీ స్కిన్ డిసీజ్ అనేది వైరస్ వల్ల వచ్చే ప్రమాదకరమైన అంటువ్యాధి అని పేర్కొన్నారు. ప్రధానంగా దోమలు, ఈగలు, ఉడుతలు వంటి కీటకాల ద్వారా ఈ వ్యాధి ఒక పశువు నుండి మరొక పశువుకు వేగంగా వ్యాపి స్తుందని వివరించారు.

ప్రధాన లక్షణాలు ఇవే:
పశువుల్లో తీవ్రమైన జ్వరం రావడం.
శరీరంపై పెద్ద పెద్ద గడ్డలు (నాడ్యూల్స్) ఏర్పడటం.
ఆకలి మందగించడం, పశువులు నీరసించిపో వడం.
పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం.

ప్రతి ఒక్కరూ టీకాలు వేయించాలి:
ఈ వ్యాధి బారిన పడకుండా ఉండటానికి ముందస్తుగా టీకా వేయించడమే అత్యంత ప్రభా వవంతమైన మార్గమని అధికారులు స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రతి రైతు తమ పశువు లకు, ముఖ్యంగా తెల్ల పశువులకు తప్పనిసరిగా లంపీ వ్యాధి నివారణ టీకాలు వేయించి, తమ పశుసంపదను సంరక్షించుకోవాలని వారు పిలు పునిచ్చారు.

ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది, రైతులు:
ఈ నివారణ టీకాల కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య, పశువైద్యా ధికారి Dr. ఎ.వి. స్వాతి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ గంగరాజు, కార్యాలయ సిబ్బంది ఖుద్రతుల్లా ఖాన్, రాజులతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మంథని/భూపాలపల్లి, నేటి శుభోదయ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండ లంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో బయాలజీ, 9వ తరగతి విద్యార్థులతో లెక్కలు చేపించి ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తులో ఏం కావాలని కోరుకుంటున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకోగా, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, సాఫ్ట్‌వేర్, ఉపాధ్యాయులుగా ఎదగాలనుకుంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారి లక్ష్యాలను కలెక్టర్ అభినం దించారు.కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేసే అవకాశం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. చెంచుకాలని నుండి వచ్చే విద్యార్థులు సుదూరం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నా రని ప్రధానోపాధ్యాయులు తెలుపగా అట్టి విద్యా ర్థులకు రవాణా సౌకర్యం లేదా సైకిల్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేష్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సర్పంచ్ మోనిక తదితరులు పాల్గొన్నారు.

రామప్రభు ఆధ్వర్యంలో 9వ శనివారం మహా అన్నదానం, ఉచిత మెగా మెడికల్ క్యాంప్

- రామప్రభు సామాజిక సేవలకు ప్రజలనుండి విశేష స్పందన , అభినందనలు..

మియాపూర్ నేటి శుభోదయ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అట్టేపల్లి లక్ష్మీనారా యణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 9వ శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబ డింది. అదే సందర్భంగా సంయుక్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ కూడా విజయవంతంగా నిర్వహించడం జరిగింది."అన్నదానం మహాదానం – ఆరోగ్యమే మహాభాగ్యం" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ రెండు సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ, స్పందన లభించింది. మహా అన్నదా నంలో వందలాది మంది నిరుపేదలు, కార్మికులు, వృద్ధులు, మహిళలు, స్థానిక ప్రజలు అన్నప్రసాదం స్వీకరించగా, ఉచిత మెడికల్ క్యాంప్‌లో వందలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణులైన వైద్యుల సలహాలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, ప్రజల సంక్షేమం మరియు సమాజ సేవే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల ఆశీ ర్వాదంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తా మని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాండు,రవి, శ్రీరాములు, సోమేశ్వర్, దయాకర్,వేణు,సాయి, శ్రీనివాస్ శ్రీరామ్,తేజ, రాంచరణ్ ఏఆర్పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, వైద్య బృందం, సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
ఉచిత మెగా మెడికల్ క్యాంప్..

మియాపూర్ నేటి శుభోదయ : సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రజా షెల్టర్స్ కమిటీ హాల్, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్ మరియు వారి తనయుడు వైభవ్ కృష్ణ లు పాల్గొన్నారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశేష సేవలందిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందడమే కాకుండా, పలు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, యువజన అభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామింత్రి బాక్సుల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, ఉచిత తాగునీటి పంపిణీ, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ, ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, క్రీడా రంగం అభివృద్ధి,వికలాంగులకు అవసరమైన సామగ్రి, విద్యా సహాయం, యువతకు క్రీడా సామగ్రి, అవార్డుల పంపిణీ, వాలీబాల్, కేరమ్ బోర్డుల పంపిణీ, ఉచిత కంటి పరీక్షల శిబిరాలు, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, మహిళా దినోత్సవ వేడుకలు, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ కార్మికులకు ఫుడ్ డ్రైవ్, సమ్మర్ కూలింగ్ స్టేషన్ల ఏర్పాటు, అలాగే అనుబంధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందుతోంది.ఈ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మియాపూర్‌కే పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు అందుకుంటూ, సామాజిక బాధ్యత, మానవతా విలువలు, ప్రజా సంక్షేమానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, యలమంచి ఉదయ్ కిరణ్ సామాజిక సేవలో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఉదయ్ కిరణ్ తనకి అత్యంత సన్నిహితుడు,హృదయానికి దగ్గరైన వ్యక్తి,యువకుడు ఇలాంటి వాళ్ళు సమాజానికి ఎంతో అవసరం అని తెలిపారు.ఉదయ్ చేస్తున్న అన్ని కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని,చాలా మంది యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశాసించారు ,యువ శక్తి ని ప్రోత్సహించడం మనందరికీ బాధ్యత అని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలని చేపడుతున్న వ్యక్తికి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమవుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు ఇలాంటి మెగా మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని

పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, "మియాపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా వందలాది మందికి అవసరమైన వైద్య సేవలు అందించగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము. మా సేవా కార్యక్రమాలకు సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులు, వైద్యులు, వాలంటీర్లు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మరియు ప్రతి ఒక్కరికీ మా ట్రస్ట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.అలాగే మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ యాజమాన్యానికి ఉచిత వైద్య సేవలు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజా షెల్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకర్, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీను, శ్రీనివాస్,సుబ్బా రాయుడు,విజయ్ ,వెంకట్ మరియు రామకృష్ణ ల కి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో సుమారు 400 మందికి పైగా ప్రజలు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు మరియు ఆరోగ్య మార్గదర్శకాలను ఉచితంగా పొందారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్,నడిమింటి కృష్ణ,పట్వారీ శశిధర్ , రావిపాటి వెంకటేశ్వర్లు, ,గోవర్ధన్, డి.సాంబశివరావు,రాజు,రాజన్,శ్రీహరి,మూర్తి,భరత్, బాబ్జీ,సత్యనారాయణ, సత్య రెడ్డి, పద్మిని, శ్రీకాంత్, శరత్, నాని, సాంబయ్య, అశోక్,మధు, ఉదయ్,శ్రీరామ్,కార్తీక్,విజయభాస్కర్, నరేందర్ రెడ్డి, పద్మ, సాయి కృష్ణ, మోహన్ రెడ్డి, ఎంసీ రెడ్డి, కృష్ణ, షా, కేవీ రావు, శేఖర్, నవ్యశ్రీ, శ్రీనివాసులు, సత్యనారాయణ, రాజేష్, కార్తీక్, దినేష్, గిరి, సీహెచ్ సాంబయ్య, బాల మురళి, నవీన్, సాధన, తాండ్ర రామచంద్ర గౌడ్, వెంకటేష్, శివ ముదిరాజ్, ప్రవీణ్, నాగసాయి, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్నచారి, మధు, శరత్, రాధాకృష్ణ, శివప్రసాద్, సర్దార్, కర్రి నాని, అశోక్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, సంజయ్, ధనరాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, వలభనేని నరసింహారావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మంథనిలో గౌడ్స్ కమ్యూనిటీ హాల్
రేనోవేషన్ పనులకు శ్రీకారం
- మున్సిపల్ చైర్మెన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని, నేటి శుభోదయ : మంథని మున్సిపాలిటీ పరిధిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో నగరాభివృద్ధి నిధులు రూ. 20 లక్షలతో గౌడ్స్ కమ్యూనిటీ హాల్ రేనోవేషన్ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి, ఆదర్శ (మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి మరియు పాల కవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘ నాయకులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్ "ప్రక్రియ ప్రోగ్రామ్ ను పర్యవేక్షించిన
ఏంఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ : తెలంగాణలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులను కాంగ్రెస్ అప్రమత్తం చేసింది.ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా పురపాలక మున్సిపల్ సంస్థ పరకాల పట్టణంలోని 26 బూతులలో సర్ ప్రక్రియను, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఎంసి పరకాల చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఈ సర్ ప్రక్రియకు సంబంధించిన కీలక పరిణామాలను ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్,వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,4వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, 51వ బూత్ బి ఎల్ ఏ, బొచ్చు కుమార్ ఆధ్వర్యంలో శనివారం చందుపట్ల రాజిరెడ్డి సర్ ప్రక్రియ పర్యవేక్షణపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ..సర్ ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తూ. క్షేత్రస్థాయిలో పర్యటించి, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగిపోకుండా చూడాలని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు (బిఎల్ఏ) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు..బూత్ ఏజెంట్లు ప్రతి బూతు పరిధిలో బిఎల్ఓ తో తిరుగుతూ ప్రతి ఓటర్ ను వెరిఫికేషన్ చేయాలి.అధేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని,అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా తొలిగిపోకుండా చూడాలి బి ఎల్ ఏ లకు సూచించారు. ఇట్టి సర్ ప్రక్రియలో నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు, పొరండ్ల వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్. గడ్డం శివకుమార్,బిఎల్ఓ కే.సునీత,హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలి.
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మంథని/ భూపాలపల్లి, నేటి శుభోదయ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండల గ్రామ పంచాయతి కార్యాలయంలో మొబైల్ టిబి ఎక్స్‌రే స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్క్రీనింగ్ ప్రక్రియ, లక్ష్యాల సాధనను జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డురూముతో పాటు కార్యాలయాన్ని పరిశీలించారు. భవనం శిథిలావస్థకు చేరుకున్నందున, మరమ్మత్తులు నిర్వహణకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. తదుపరి బల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియపై తహసీల్దార్ ను అడిగి తెలుసుకుని, సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం రావులపల్లి అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. మాతా–శిశు సంరక్షణ రికార్డులు, మొబైల్‌లో వాక్సిన్ నమోదు చేసిన వివరాలను పరిశీలించారు.వ్యాధుల బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు తప్పనిసరిగా వాక్సిన్ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలను స్వాగతించిన ఎఫ్ఎల్‌పీసీ
- జూనియర్ అడ్వకేట్ల సంక్షేమమే లక్ష్యం – హెల్త్ ఇన్సూరెన్స్, నెలవారీ స్టైపెండ్, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కృషి

ఖమ్మం, నేటి శుభోదయ : రాష్ట్రంలోని జూనియర్ అడ్వకేట్ల సంక్షేమం, వృత్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర సంక్షేమ విధానాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ డిమాండ్ చేసింది. జూనియర్ అడ్వకేట్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, నెలవారీ స్టైపెండ్, తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరింది.ఖమ్మం నగరంలోని ద్వారకానగర్ లయన్స్ క్లబ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జూనియర్ అడ్వకేట్ల సంక్షేమ అవగాహన కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బిచ్చల తిరుమలరావు, మామిడి హనుమంతరావు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండ్ జేఏసీ చైర్మన్ యడ్లపల్లి రమేష్, అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు, తన్నీరు లలిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాళ్లూరి దిలీప్ చౌదరి మాట్లాడుతూ 2019 తర్వాత బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న జూనియర్ అడ్వకేట్లందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, ఐదేళ్లలోపు ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ అడ్వకేట్లకు నెలవారీ స్టైపెండ్, అలాగే తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అడ్వకేట్ల సంక్షేమాన్ని శాశ్వతంగా బలోపేతం చేయాలంటే కార్పస్ ఫండ్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా W.P.(Civil) No.770/2026 – Sarika Tyagi vs. Union of India కేసులో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం జారీ చేసిన చారిత్రాత్మక మధ్యంతర ఆదేశాలను ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. ముఖ్యంగా యంగ్ అడ్వకేట్స్ ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫండ్, మహిళా అడ్వకేట్లకు ప్రత్యేక మౌలిక వసతులు, బార్ అసోసియేషన్లలో ప్రాథమిక సౌకర్యాల కల్పన, అడ్వకేట్ల సంక్షేమ చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు చేసిన సూచనలు దేశవ్యాప్తంగా న్యాయవాదులకు ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు."మేము చాలా కాలంగా ప్రభుత్వం ముందు ఉంచుతున్న అంశాలనే నేడు సుప్రీంకోర్టు కూడా ప్రస్తావించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. అడ్వకేట్ల సంక్షేమం కోసం మా పోరాటం మరింత బలోపేతంగా కొనసాగుతుంది" అని తాళ్లూరి దిలీప్ చౌదరి తెలిపారు.సీనియర్ న్యాయవాది మామిడి హనుమంతరావు ఈ–ఫైలింగ్ విధానం, సర్టిఫికేట్ ఆఫ్ వెరిఫికేషన్ రూల్స్–2015పై సమగ్ర అవగాహన కల్పించగా, కొత్త వెంకటేశ్వరరావు అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యత్వం, దాని ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.జేఏసీ చైర్మన్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు అయిన ప్రతి జూనియర్ అడ్వకేట్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అందే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.పెద్ద సంఖ్యలో జూనియర్ అడ్వకేట్లు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వారు అభినందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. అడ్వకేట్ల సంక్షేమం, వృత్తాభివృద్ధి, ఆర్థిక భద్రత కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

పచ్చదనం పరిమళించే దిశగా
"హరితో దయ" కార్యక్రమం

హైదరాబాద్, నేటి శుభోదయ : చింతల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో "స్మార్ట్ లివింగ్ – హరితో దయ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడిమెట్ల సీఐ రామచంద్రారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలు ప్రతి నెలా "స్మార్ట్ లివింగ్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, డీన్ సైదులు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్లు మురళీకృష్ణ, వెంకట శివ, డీన్ సైదులు, ఏవో సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.